తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## 27వ వార్షికోత్సవ

ప్రత్యేక అనుబంధం

మెదక్ | సంగారెడ్డి

2023

పేజీలు 32





# వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు




## భక్తుల పాలిట అభయ ప్రధాత పాతూర్ అనాది హనుమాన్ దేవాలయం

మెదక్ మండల పరిధిలోని పాతూర్ గ్రామ శివారులో గల పద్మరాయుడి గుట్టపై బ్రహ్మచర్యం పాటిస్తూ ఆదారి వెంబడి వెళ్లేబాటసారులకు నీరు, ఆహారం నీరు వసతి గృహం కల్పిస్తూ 40 సంవత్సరాలుగా సేవ చేసిన బూర్ల వెంకయ్య కుమారుడు బూర్ల విఠల్‌గుప్తా ఆధ్వర్యంలో వెలసిన శ్రీవీర అభయ ప్రసన్న అనాది హనుమాన్ దేవాలయం అప్పటల్లో బహుప్రచూర్యం పొందింది. కాలం గతించి పాడుబడిన వేళ్లాడి గుళ్లలో ఒకటిగా చరిత్రలో నిలిచిపోయింది. వారి మనుమరాలు గ్రామానికి చెందిన పోగాకు ప్రమీల భర్త అశోక్‌ల ఆధ్వర్యంలో మరల పునర్జీవనం పొందనుంది. బూర్ల విఠల్‌గుప్తా 1930 ప్రాంతంలో వివాహానం చేసుకోకుండా గుట్టపై నివాసం ఏర్పాటు చేసుకుని బాటసారులకు ఆహారం నీరు వసతి ఏర్పాటు చూస్తూ గ్రామస్తులకు చిన్న చిన్న ఆయుర్వేద వైద్యం అందిస్తూ తాను కవిగా కవితలురాస్తూ కాలం వెల్లబూస్తుండగా రాత్రులు కనిస్తూ హనుమంతుడు కలలో కనిపిస్తూ తనను అక్కడ ఏర్పాటు చేసుకోవల్సిందిగా కోరాడు.




## మైనంపల్లి స్వచ్ఛంద సేవలు ఎప్పటికీ కొనసాగుతాయి




**పొగాకు రామకృష్ణ**
**మెదక్ రూరల్, ప్రభాతవార్త**

మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ సేవలు ఎప్పటికీ మెదక్ నియోజకవర్గంలో కొనసాగుతూనే ఉంటాయని మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ మైనంపల్లి రోహిత్ అన్నారు. తమ కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టింది మెదక్ నియోజకర్గ ప్రజల అభిమానమే అన్నారు. తమ కుటుంబానికి మెదక్ నియోజకవర్గంలో ఎనలేని బంధం ఉందని, అది బలపడుతూ విడదీయరాని బందంగా ఏర్పడిందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో రామాయంపేట నియోజకవర్గం ఉన్న సమయంలోనే తన తండ్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, తల్లి వాణిల ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడే సేవలు ప్రారంభించామన్నారు. మైనంపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనే కాకుండా మెదక్ జిల్లా వ్యాప్తంగా తమ సంస్థ సేవలు పొందిన వారే ఉన్నారన్నారు. తమ సంస్థ సేవలను గుర్తించిన జిల్లా ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని గుర్తుంచుకుంటున్నారన్నారు.

మండలానికి ఒక అంబెలెన్స్, గ్రామగ్రామాన వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, బోరు బావులు త్రవ్వించడం, అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ, చదువుకోవడానికి పుస్తకాలు, పాఠశాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, పండగలకు నిరుపే దలకు బట్టలు, చలికాలంలో హాస్టళ్లలో, బీద వారికి దుప్పట్లు పంపిణీ తదితర ఎన్నో సేవా కార్యక్రమాలను సంస్థ ద్వారా అందించామన్నా రు. మైనంపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ ట్రస్టు ద్వారా జిల్లాలో క్రీడాభి మానులకు ప్రోత్సహించానికి పలుసార్లు టౌర్నమెంట్లు పెట్టామన్నా రు. తమ సంస్థకు మెదక్ జిల్లా ప్రజలతో విడదీయరాని బంధం ఏర్పడిందన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడమే తమ ఏకైక లక్ష్యమని, దీనిని ఎవరూ అడ్డుకో లేరని, ఆపలేరని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామగ్రామాన తమ సంస్థకు సభ్యులు ఉన్నారన్నారు. ఆ సభ్యుల ద్వారా గ్రామగ్రామాన సమస్యలను తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరి ఆశీస్సులు, తమ సంస్థపైన, తమ కుటుంబపైన ఎప్పటికీ ఉండాలని కోరుకుంటున్నారన్నారు. త్వరలోనే మైనంపల్లి రోహి త్ తన రాజకీయ ప్రస్థానాన్ని తన తండ్రి మొదలుపెట్టిన నియోజకవర్గం నుంచే మొదలు పెట్టాలని ప్రజల నుండి అనేక విజ్ఞప్తులు వస్తున్నాయి.













వార్తకు 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 27వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
కె.భాస్కర్ రెడ్డి
కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రా. మిర్జాపూర్ (ఎన్), మం. న్యాల్‌కల్
సిద్ధి లింగయ్య స్వామి
పిఏసిఎస్ ఛైర్మన్, గ్రా అండ్ మం. న్యాల్‌కల్


వార్తకు 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 27వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఢిల్లీ వసంత్ బి.ఇ.
ప్రముఖ సామాజిక ఉద్యమకారులు,
జి.కాట్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్,
జహీరాబాద్ నియోజకవర్గం


వార్త 27వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు


వార్తకు 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
లక్ష్మగౌని సరిత - సురేందర్ గౌడ్ సర్పంచ్, మాదారం


వార్తకు 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త
వార్త 27వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
మోసిన్ ఖురేషి
రియల్ ఎస్టేట్, కంది
ఖాజా ఖురేషి
ఉప సర్పంచ్, కంది


వార్తకు 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు జాతీయ దినపత్రిక వార్త 27వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు
తన్నీరు హరీష్ రావు గారు
ఆర్థిక మరియు ఆరోగ్య శాఖమంత్రి
పట్లోళ్ళ నరహరి రెడ్డి
చైర్మన్ జిల్లా గ్రంథాలయ సంస్థ - సంగారెడ్డి
















## సరిలేరు నీకెవ్వరూ అంటూ మహేష్‌గుప్తను అభినందిస్తున్న మండల ప్రజలు

**(ఇసుగారి మల్లేష్, శివ్వంపేట)**

ప్రస్తుత సమాజంలో నిరుపేదలను ఆదుకుంటూ లక్షలాది రూపాయలు తన కష్టార్జితమైన సంపాదనలో భాగంగా జిల్లా పరిషత్తు ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త నునున్నానంటూ ఆపదలో ఉన్న పేదవారిని పరామర్శిస్తూ, ఆర్థిక సహాయాలు అందిస్తూ తన సంకల్పాన్ని కొనసాగిస్తున్నారు. మహేష్‌గుప్తను మండలంలోని ప్రజలందరూ అభినందిస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఆదపలో ఉన్నట్లు ఏ గ్రామం నుండైనా సమాచారం అందగాను తక్షణమే స్పందిస్తూ ఆర్థిక సహాయాలు అందిస్తూ ముందుకు వెళ్తున్నారు. చాలా సంవత్సరాలుగా తనకు దేవుళ్లు అందిస్తున్న దీవెనలతో దేవాలయాల నిర్మాణాలను లక్షలాది రూపాయల విరాళాలు అందిస్తూనే మరో వైపు మండల ప్రజలను తన బంధువులుగా భావిస్తూ ఆర్థిక సహాయం అందించడనే తన సంకల్పమని ఆయన ముందుకు నడుస్తున్నారు. త్రాగే నీళ్లు అందడం లేదని తెలిసిన గ్రామాలకు వెళ్లి అక్కడి స్థానికులను అడిగి ప్రజలకు త్రాగు నీరు అందించాలనే తపనతో ఇప్పటి వరకు అనేక మంచీనీటి బోర్లు త్రవ్వించడంతో పుష్కలంగా నీరు కూడా లభించాయి. ఈ సందర్భంగా ఆయనను ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు. ఈయన చేస్తున్న సేవా కార్యక్రమాలు చూస్తున్న ప్రముఖులుగా కూడా మహేష్‌గుప్తను అభినందిస్తున్నారు. నియోజకవర్గంలో మహేష్‌గుప్త తెలియగానే సేవా సంకల్పం గల వ్యక్తి అంటూ ఆయనకు వందనం అంటున్నారు. భక్తి సంకల్పంమే కాకుండా పేదలకు సేవ చేయాలనే ధృడ సంకల్పం ఆయనలో ఉన్న ప్రధాన ఉద్దేశమని అంటున్నారు. నునున్నానంటూ గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులను అడుగుతూ తక్షణమే పరిష్కారానికి శ్రీకారం చుట్టడం ఆయన గొప్పతనం. దైవ కార్యక్రమాలు నిర్వహించినా యువతకు ప్రోత్సాహం అందించడం, నిరుపేద ఆడపడుచుల పెళ్ళిళ్లకు సహాయం చేయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేయడం పట్ల ఆయన ఒక సేవా సంకల్పం గల వ్యక్తి అంటూ అనేక మంది అంటున్నారు.



























# ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు తీసుకెళ్లాలి

**-బిఆర్ఎస్ నేతలకు ఎమ్మెల్యే సూచన**

**జహీరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ శ్రేణులు ప్రజల చెంతకు తీసుకుపోవాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సూచించారు. మంగళవారం పట్టణంలోని పివిఆర్ గార్డెన్ లో నియోజకవర్గ ముఖ్య ప్రతినిధుల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్న ఘనట ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. వచ్చే శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు యంజి రాములు యాదవ్, నర్సింలు యాదవ్, రాచయ్యస్వామి,ఇ శ్రీనివాస్‌రెడ్డి, మంకాల్ సుభాష్, గుండప్ప, విజయ్‌కుమార్, సంగమేశ్వర్, మంజుల తదిత



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం

రులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే మాణిక్‌రావు బిఆర్ఎస్ జండాను ఆవిష్కరించారు.




# బొంబాయి కాలనీలో పబ్లిక్ కాంటాక్ట్

**రామచంద్రాపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో మంగళవారం పబ్లికన కాంటాకన్ట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిఆ కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజల సమస్యలను అడగి తెలుసుకున్నారు. కాలనీలో శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్థంభాలు మార్చడం, వర్షపు నీటి కాలువలపై స్లాబు వేయడం, వీధి లైట్లు అమర్చడం, దోమల బెడద అధికంగా ఉన్నందున వారానికి రెండు మార్లు దోమల మందు పిచికారి చేయాలని కార్పోరేటర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రైనేజి పైప్‌లైన్‌లో మ్యాన్‌హోల్స్ లోపల ప్లాసింబగ్ చేయడం , వాటి ఎత్తు పంఎచడం, మెయిన్ హోల్ కవర్స్ లేనిచోట బిగించడం, లేని చోట అదనపు మ్యాన్ హోల్స్ కట్టించాలని కార్పోరేటర్ సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్


మాట్లాడుతున్న కార్పోరేటర్ దృశ్యం

బాలయ్య, ఏఈ ఇంచార్జి చంద్రశేఖర్, జలమండలి అధికారి నాయక్, అధికారులు లిఖిత, రాజు, బిఆర్ఎస్ సర్కిల్ యూత్ అధ్యక్షులు నరసింహా, వార్డు సభ్యులు గిరి, నాయకులు కృష్ణగౌడ్, రాజేందర్, అజీమోద్దిన్, బాబా, షరీఫ్, సామ్యూల్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

# వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు










# వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దత్తచలపుణ్యక్షేత్రం

అన్వర్ హుసేన్
(ప్రభాతవార్త హత్నూర )

హత్నూర మండలం మాదుర గ్రామపంచాయతీ పరిధిలో వెలసిన దత్తచలక్షేత్రం దినదినాబివృద్ధి చెందుతూ, భక్తుల కొంగు బంగారంగా విరసిల్లుతుంది. ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించి దత్తజయంతి ఉత్సవాలకు భక్తుల సంఖ్య ప్రతిసంవత్సరం పెరుగు తుండటం ఇక్కడి పూణ్యక్షేత్రం ప్రత్యే కతగా చెప్పవచ్చు. హత్నూర నుండి మాధుర గ్రామానికి వెళ్ళె మార్గ మద్యలో గుట్టపై వెలసిన దత్తచలక్షేత్రం దార్మీక క్షేత్రంగా పేరు గాంచింది.ప్రతిరోజు ఆద్యా త్మీక కార్యాక్ర మాలతో భక్తుల సందటితో కనిపిస్తుంది. గతంలో కంటే పోల్చుకుంటే ఇక్కడికి వచ్చే భక్తులకు కల్పిస్తున్న సౌక ర్యాలు చాల మెరుగుపడ్డాయి. గతంలో వాహ నాలు గుడివరకు వెళ్ళడానికి భక్తు లు ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం నిర్వాహకు లు చూపిన చోరవతో, పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేవనే చేప్పాలి. తాటునీటి సౌకర్యం, వసతి సౌకర్యాలు పెరుగుపడ్డాయి. ఇక్కడికి వచ్చే భక్తులు ప్రతిరోజుల యజ్ఞాలు జరుపుతుంటారు. ఈమద్య కాలంలో పుణ్యక్షేత్రంలో పెండ్లీలు చాల జరుగుతున్నాయి. చాల మంది భక్తులు తమ కుమారుడి,కూతురి వివాహలు ఇక్కడ జరిపించడానికి ఇష్టపడుతున్నారు.రాష్ట్రమంత్రలు,రాజ్యసభ సభ్యు లు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా అధికారులు,న్యాయస్థానాల అధికారులు చాల మంది ఇక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు.ఇక్కడ జరిగే కార్యక్రమాలకు మత్నూర మండలంలోని గ్రామాల భక్తులే కాకుండా, ఇతర జిల్లాలో కర్ణాటక రాష్టం నుండి కూడ భక్తులు వస్తుంటారని నిర్వాహకులు తెలిపారు. ప్రతిసంవత్సరం దత్తజయంతి సందర్బంగా వారంరోజుల పాటు జరిగే కార్యాక్రమాలు ఇక్కడి భక్తులను ఆకర్షిస్తుంటారు. జిల్లా నలుమూలల నుండి భక్తుల జయంతి ఉత్సవాలలో పాల్గోంటారు.ఇక్కడికి చేరుకోవడానికి ఆర్టీసి బస్సు సౌకర్యాం కూడ ఉంది. హత్నూరలోని ఐటిఐ వద్ద దిగితే, అక్కడినుండి అటోలో ఆలయం వరకు చేరకునేందుకు సౌకర్యం ఉంది.




























శిథిలావస్థకు గురైన ఆలయం



నంది విగ్రహం తలనరికి, విగ్రహాన్ని పొదల్లో పడవేసిన దృశ్యం

## తిప్పన్నగుల్లలో అపురూప కట్టడాలు శిథిలం

**గత వైభవానికి చిహ్నంగా నిలిచిన ఆలయం**

**120 ఏళ్లక్రితం నిర్మించిన ఆలయం నేలమట్టం**

(డి.జి.శ్రీనివాసశర్మ)
రామాయంపేట, ప్రభాతవార్త ః

గత వైభవానికి చిహ్నంగా నిలిచిన ఎన్నో అపురూప కట్టడాలు నేలమట్టమవుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. దీనితో ఆ కట్టడాలు ఇప్పటికే చాలావరకు శిథిలమై రూపుకోల్పోవడంపట్ల గ్రామస్థులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే...నిజాంపేట మండల తిప్పన్నగుల్ల గ్రామంలో సుమారుగా 120 ఏళ్ల క్రితం నిర్మించిన శివాలయం ఆలనా పాలనా కరువై శిథిలమైంది. గ్రామానికి చెందిన తిప్పన్న అనే భక్తుడు 120 ఏళ్ల క్రితం గ్రామాన్ని ఆనుకునే శివాలయం నిర్మించినట్లు తెలుస్తుంది. కాగా సరైన ఆలనాపాలనా లేకపోవడంతో ప్రస్తుతం ఆలయం పూర్తిగా శిథిలపై నేలమట్టమైంది. ఆలయం ముందరి బాగంలో ప్రతిష్టించిన నంది విగ్రహాలు రెండింటిని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఒక విగ్రహం తల నరికివేయగా, మరో విగ్రహాన్ని ముళ్లపొదల మద్య పడవేశారు. కాగా ఈ ఆలయం అపురూపకట్టడాన్ని గతంలో ఎంతో మంది చూసి వెళ్లారు. పురావస్తు శాఖ అధికారులు సైతం శిథిలమైన ఆలయాన్ని పరిశీలించి బాగు చేయిస్తామని చెప్పి పట్టించుకోలేదని గ్రామస్థులు వాపోయారు. కాగా ఈ ఆలయానికి చెందిన ఖడీ రాళ్లను గతంలో చెరువు కట్ట నిర్మాణానికి వినియోగించారని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ ఆలయాన్ని బాగు చేయిస్తే గ్రామానికి మంచి పేరు వస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు. అంతే కాకుండ తిప్పన్న పేరుతోనే చెరువు నిర్మాణం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా పురావస్థు శాఖ అధికారులు కల్పించుకొని యుద్ధప్రాతిపదికన శిథిలావస్థకు గురైన తిప్పన్నగుల్ల ఆలయాన్ని పట్టించుకోవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.









# వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

## పేపర్‌కప్.. హెల్త్ ప్యాకప్ !!

**ప్లాస్టిక్ కన్నా ప్రమాదకరం**
**పేపర్ కప్పులలో టీ, కాఫీ, జ్యూస్‌ల సేవనం**
**పలు రసాయనాలతో ప్రజలు ఆరోగ్యం హననం**
**కేన్సర్‌కు కూడా కారణమవుతున్న వైనం**
**స్టీలు, గాజు గ్లాసుల వాడకమే శ్రేయస్కరం**
**పేపర్ కప్‌లపై ప్రమాద ఘంటికలు మోగిస్తున్న శాస్త్రవేత్తలు**

(మర్కు నగేష్ సాగర్)

**రామాయంపేట మున్సిపాలిటీ, ప్రభాతవార్త ః**

బ్రిటీష్‌వారు వెళ్తూ వెళ్తూ మనకు అంటించిపోయిన అలవాట్లలో టీ, కాఫీ ఒకటి. చాలా మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగకుంటే రోజు ప్రారంభం కాదు. దైనందిన జీవితంలో కార్మికులు, ఉద్యోగులు మానసికంగా ఉల్లాసం పొందేందుకు టీ, కాఫీలు సేవించడం మామూలైపోయింది. తొలుత గాజు, స్టీలు గ్లాసులతో ప్రారంభమైన వీటి ప్రస్థానం...ప్లాస్టిక్ గ్లాసులకు మారింది. అవి ప్రమాదకరమని తేలడంతో పేపర్‌కప్‌లు వాడడం పరిపాటిగా మారింది. అయితే ప్లాస్టిక్ కప్‌లకన్నా కూడా పేపర్ కప్‌లు ఆరోగ్యానికి మరింత చేటు చేస్తున్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. "పేపర్‌కప్‌ల వాడకంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం"

మారుతున్న మన ఆహారపు అలవాట్ల కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. చాలా మంది రోజుకి నిత్యం టీ, కాఫీలు తాగే అలవాటు ఉంటుంది. నైట్‌షిఫ్ట్‌లో పని చేసేవారు నిద్రరాకుండా ఉండటానికి టీ తాగడం సాధారణం అయినా...పగటిపూట కూడా నిత్యం టీ, కాఫీలు **(11వ పేజీలో)**















పేపరు కప్పుల దృశ్యం

సేవిస్తూ పనులు చేసుకునే వారు ఎంతోమంది ఉన్నారు. అయితే ఇంట్లో వాడినట్లు హోటల్‌లలో, టీ దుకాణాల్లో, కాఫీ షాప్‌లలో స్టీల్ గ్లాస్, పింగాణి కప్‌లకు బదులుగా ప్లాస్టిక్ కప్‌లు వాడకం ప్రారంభమైంది. అయితే ప్లాస్టిక్ కప్‌లు ఆరోగ్యానికి ప్రమాదకరమని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించారు. దీంతో ఇప్పుడు అందరూ టీ తాగడానికి పేపర్ కప్స్ ఉపయోగిస్తున్నారు. కానీ ఈ పేపర్‌కప్‌లో టీ, కాఫీ తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రమాదమని, పేపర్‌కప్‌లో టీ తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని పరిశోధకులు వెల్లడిస్తున్నారు.

**పాలియస్టర్ వాడకంతో పేపర్‌కప్‌ల తయారీ....:**

సాధారణంగా పేపర్ కప్‌ను థర్మాకోల్‌తో తయారుచేసేవారు. కానీ ఇప్పుడు చాలామంది థర్మాకోల్ బదులుగా పాలియస్టర్ అనే ఒకరకమైన ప్లాస్టిక్ ఉపయోగిస్తూ పేపర్‌కప్‌లు తయారు చేస్తున్నారు. ఈ కప్పులలో వేడి వేడి పదార్థాలు పోయగానే వాటిలో ఉండే ప్లాస్టిక్ కణాలు కరిగిపోయి టీ, కాఫీలో కలిసిపోతాయి. అలాగే పేపర్‌కప్ తయారీ ప్రక్రియలో ఎన్నో రసాయనాలను వాడడం జరుగుతోంది. దీంతోపాటు కప్పులోకి ద్రవపదార్థం ఇంకకుండా సన్నటి మైనపు పూతను కూడా వేయడం జరుగుతోంది. ఇటువంటి డిస్పోజల్ పేపర్‌కప్పులో వేడివేడి టీ, కాఫీ తాగడం వల్ల అత్యంత ప్రమాదకరమైన రసాయనాలతో పాటు..100ఎంఎల్ టీ, లేదా కాఫీ తాగినట్లైతే 75 వేలకు పైగా అతిసూక్ష్మ ప్లాస్టిక్ కణాలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇలా పేపర్‌కప్పులో టీ, కాఫీ తాగడం వల్ల క్రమంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు మొదలవుతాయి. అంతేకాకుండా కేన్సర్ వంటి ఆరోగ్య సమస్యలు కూడా వచ్చి ప్రాణాపాయం కలిగే ప్రమాదం ఉంది. దీంతో పాటు పేపర్‌కప్పులలో టీ, కాఫీ తాగడం వల్ల క్రోమియం, కాడ్మియం వంటి హానికర లోహాలు శరీరంలోకి ప్రవేశించి అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తాయి. పేపర్ కప్పులలో టీ తాగడం **(12వ పేజీలో..)**












వల్ల కేన్సర్, హానికర అసమ తుల్యత, దృష్టి లోపాలు, తరుచుగా అలసట చెందడం, చర్మ సంబంధిత రోగాలు లాంటి ఎన్నో సమస్యలు తలెత్తుతాయి. అందవల్ల పేపర్ కప్పుల కు బదు లు సాధ్యమైనంతవరకు స్టీల్‌కప్పులు, గాజు కప్పులలో తాగడం మంచిదని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ కప్‌లపైఖరగ్‌పూర్ ఐఐటీలో జరిగిన పరిశోధనలో ఈ భయంకర వాస్తవాలు వెల్లడయ్యాయి.

**పారిశుధ్యానికి చేటు తెస్తున్న పేపర్‌కప్‌లు...:**

పేపర్‌కప్పులలో తేలికైన ప్లాస్టిక్‌లో డిన్సిటీ పాలిథిన్ ఉండటం వల్ల వాటిని రీసైక్లింగ్ చేయాటానికి కూడా కష్టమవుతోంది. ప్లాస్టిక్ కప్‌లను మించి పేపర్ కప్‌లు పారిశుధ్యానికి చేటు చేస్తున్నాయి. తద్వారా పర్యావరణానికి తీవ్ర విఘా తాన్ని కలిగిస్తున్నాయి. అహ్మదాబాద్‌లో పేపర్‌కప్‌ల వినియోగంతో పారిశుధ్య సమస్యలు తలెత్తాయి. మురుగుకాలువలు పూర్తిగా పేపర్‌కప్‌లతో పూడుకుపోయి, ప్రజారోగ్యానికి తీవ్ర భంగం కలగడంతో అహ్మదాబాద్ మున్సిపల్ అధికారులు నగరంలో పేపర్‌కప్‌ల వినియోగాన్ని నిషేధించారు. అందుకు బదులుగా వారు సాంప్రదాయంగా వాడే మట్టికప్‌లను, గాజు గ్లాసులను తిరిగి ప్రోత్సహించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన వారణాసి పరిసర ప్రాంతాల్లో కూడా ప్లాస్టిక్ కప్‌లతో పాటు పేపర్‌కప్‌లను నిషేధించారు. ఆయా ప్రాంతాల్లో ఇప్పుడు అందరూ ప్రజలు ఇళ్లలో సాధారణంగా వాడే స్టీలు గ్లాసులు వాడుతున్నారు. అదే విధంగా దుకాణాల్లో 90 శాతంకు పైగా మట్టికప్పులే వాడడం జరుగుతోంది. తద్వారా ఎంతోమందికి ఉపాధి కలగడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ జరుగుతోంది.

**ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి....:**

ప్లాస్టిక్‌కప్‌ల వినియోగం ఎంతోమందికి ఉపాధి కల్పించింది. దానిని నిషేధించడంతో వారందరూ పేపర్‌కప్‌ల తయారీని చేపట్టారు. కప్‌ల తయారీలో ఎంతోమంది ఉపాధి పొందుతున్నారు. పేపర్‌కప్‌లను పూర్తిగా నిషేధించాలంటే దానిపై ఆధారపడి బతుకుతున్న వారికి ప్రత్యామ్నాయ మార్గాలను చూడాల్సి ఉంటుంది. ఈరోజు కాకపోయినా...రేపు అయినా నిషేధం చేయాల్సి ఉంది. కాబట్టి ప్రభుత్వం ఆ దిశగా దృష్టిసారించి, ఈవిషయంలో సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేసి, అమలుచేసి, ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది..













# పాత భవనం శిథిలం

**కొత్త భవనం అసంపూర్తి....**

**బిక్కుబిక్కుమంటున్న రెవెన్యూ సిబ్బంది...**

**ఇది రామాయంపేటలో ఉన్న తహశీల్దార్ కార్యాలయం**

**(డి.జి.శ్రీనివాసశర్మ)**



శిథిలావస్థకు గురైన తహశీల్దార్ కార్యాలయం

**రామాయంపేట, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా పథకాలు, నిర్మాణాలు చేస్తున్న కొన్ని మాత్రం అసంపూర్తి గానే మిగిలిపోతున్నాయి. శిథిలావస్థకు గురైన కార్యాలయాల్లోని ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిసున్నా, పట్టించుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుంది. మండల కేంద్రమైన రామాయంపేట పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం పూర్తి గా శిథలావస్థకు చేరుకోగా, ఆ కార్యాలయం వెనుకబాగంలో అట్టహా సంగా నిర్మాణం మొదలెట్టి అసంపూర్గిగా వదిలివేయడం గమనించదగ్గ విషయం. దీంతో గత్యంతరం లేక రెవెన్యూ సిబ్బంది తమ విధులను శిథిలావస్థకు గురైన ఆ భవనంలోనే నిర్వహిస్తున్నారు. కొత్త భవనం నిర్మాణానికి గాను కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు అప్పట్లో అధికారులు ప్రకటించినా ఇంతవరకు నిధులు విడు

13వ పేజీలో..

















అసంపూర్తిగా కార్యాలయం నిర్మాణం పనులు

దల కాకపోవడంతో నిర్మాణం పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. రామాయంపేట పట్టణంలో ఉన్న తహ శీల్దార్ కార్యాలయం భవన నిర్మాణానికి గాను 1981లో అప్పటి ఎమ్మెల్యే, ఈ నియోజకవర్గంనుడి ముఖ్యమం త్రిగా ప్రాతినిథ్యం వహించిన దివంగత టంగుటూరి అంజ య్య చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఆసమ యంలో భవనాన్ని సక్రమంగా నిర్మించలేదన్న ఆరోపణలు రావడం, అనతికాలంలోనే సదరు భవనం శిథిలా వస్థ స్థితికి చేరుకుంది. కేవలం 40 ఏళ్లకే భవనం పూర్తిగా శిథిలా వస్థకు గురైంది. భవనం స్లాబ్‌భాగం దెబ్బతినడంతో పాటు చిన్నపాటి చిను కులు కురిసినా, వర్షం దారగా కారు తుంది. దీనితో కార్యాలయం లో ఉన్న విలువై ఫైళ్లు తడిసి పోయే ప్రమాదం ఉంది. కొన్ని సంధర్బాల్లో కార్యాలయ సిబ్బంది వర్షం కురిసినప్పుడు నీటి ధారలకు అడ్డంగా గిన్నెలు పెడు తున్నారు. భవనం మొత్తం గోడలు బీటలు పారడంతో పాటు స్లాబ్ కింది బాగం పెచ్చులు ఊడి పడుతుం డడంతో ఎప్పు డు ఏమి జరుగుతుందోనని అధికారులతో పాటు వివిధ పనుల కోసం కార్యాలయం కు వస్తున్న ప్రజలు ఆందో ళన చెందుతు న్నారు. ఇటీవల తహశీల్దార్ తన గదిని పక్కనే ఉన్న మరో భవనం లోకి మార్చారు. మిగతా సిబ్బంది మాత్రం శిథిలా వస్థకు గురైన కార్యాలయం లోనే పనులు చేస్తున్నారు. కొత్త భవనానికి రెండేళ్ల క్రిత మే శంకుస్థాపన గావిం చారు.

అప్పట్లో దీనికి కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రజాప్రతినిధులు ప్రకటించినా అట్టి నిధులు విడుదల కాకపోవడంతో పనులు అర్థాంతరంగా నిలిచి పోయాయి.

కాంట్రాక్టర్ సుమారు 25 శాతం వరకు పనులు చేసి ఆపివేశారు. సుమారు 40 లక్షల రూపాయల మేర పని జరిగినట్లు తెలుస్తుంది. భవ నానికి సంబంధించి కేవలం స్లాబ్ నిర్మాణం మాత్రమే పూర్తయింది. పాత భవనం పూర్తిగా శిథిలమవడంతో పాటు కొత్త భవనం నిర్మా ణం పనులు అసంపూ ర్తిగా నిలిచిపోయాయి. గతంలో పలు మార్లు భవనం స్లాబ్ కిందిబాగం నుండి సిమెంట్ పెచ్చులు ఊడిపోవడంతో పనుల నిమిత్తం కార్యాల యానికి వచ్చిన వారు తృటిలో ప్రమాదం నుండి తప్పించుకున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రామాయంపేట తహశీల్దార్ కార్యాలయాన్ని తొందరగా నిర్మించాలని ఇక్కడి ప్రజలు, ఉద్యోగులు కోరుతున్నారు.


















## వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# కోరిన కోరికలు తీర్చే భక్తులకు కొంగు బంగారంగా తునికి నల్ల పోచమ్మ

పొన్నం మనోహర్ గౌడ్
కౌడిపల్లి ప్రభాతవార్త

ఎన్నో యేండ్ల చరిత్ర కల్గి నేటికి భక్తులు కోరిన కోరికలు తీర్చి...భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతూ.... జిల్లాలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరు గాంచింది తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లి. ప్రతి యేట హోళీ పండుగ తర్వాత మూడవ రోజు నుండి జాతర ఉత్సవాలు కొనసాగుతాయి. జాతర ప్రారంభించి నాల్గు రోజుల పాటు ఉత్సవాలను అత్యాంత్య వైభవంగా నిర్వహించ బడుతాయని ఆలయ ఈఓ మోహన్ రెడ్డి, చైర్మెన్ తాళ్ల గోపాల్ రెడ్డిలు పేర్కొన్నారు.



శ్రీ నల్ల పోచమ్మ ఆలయ దృశ్యం

గత ఎనిమిది సంవత్సరాల కిందటనే ఈ ఆలయం స్థానిక ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ప్రత్యేక చోరవ వలన ప్రభుత్వ దేవదాయ, ధర్మదాయ ఆదీనంలోకి వచ్చిందని వారు గుర్తు చేశారు. అంతకు పూర్వం ఈ ఆలయంకు గ్రామస్థులే కమీటీను ఏర్పాటు చేసుకోని ఉత్సవాలు నిర్వహించే వారని వారు అన్నారు. కాగా 2023వ సంవత్సరం ఉత్సవాలను ఎంతో వైభవంగా జరిపించినట్లు ఈఓ మోహన్ రెడ్డి తెలిపారు. మన రాష్ట్రంలో ఏలాంటి వైరస్ బాధలతో రోగుల జాడ లేక పోయినప్పటికి భక్తులు తమ తమ జాగ్రత్తలతో వాతావారణంకు అనుగు ణంగా మెదులుతూ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ఆలయ సిబ్బంది కృషి చేస్తుంది. జాతర ప్రారంభం నాటి నుండి ఉత్సవాలకు గాను అమ్మవారి ఆలయంను రంగు రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, ఆలయానికి విద్యుత్తు దీపాలను అలంకరించుతారు. భక్తులను సాగరంగా స్వాగతం పల్కే మెదక్-హైదరాబాద్ ప్రధాన రోడ్డుపై గల స్వాగత తొరణంకు రంగులు వేసి, విద్యుత్తు దీపాలను అలంకరించి భక్తులు జాతరకు వచ్చేందుకు ఆకర్షితంగా స్వాగత తోరణంను తీర్చిదిద్దుతారు. ఉత్సవాలను తిలకించడానికి తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైతుంటారు,( 15వ పేజీలో..)



ఈఓ మోహన్‌రెడ్డి ఫైల్ చిత్రం



భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన షెడులకు రంగుల వేసిన దృశ్యం
















## తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ చరిత్ర

36 యేండ్ల క్రితం తునికి గ్రామం తీవ్ర కరువుకాటకాలతో ప్రజలు ఆల్లాడుతుంటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో గ్రామానికి చెందిన ఓ మహిళ కళలో అమ్మవారు వచ్చి గ్రామ శివారులోగల శ్రీ రాజరాజేశ్వరీ ఆలయ సమీపంలో తన విగ్రహం ఉందని, దానిని తీసుకోచ్చి గ్రామంలో పున:ప్రతిష్టాప చేసినచో గ్రామంలో కరువుకాటకాలు ఉండవని చెప్పినట్లు గ్రామ పెద్దలకు తెలియ చేసింది. గ్రామస్థులు మహిళ కలలో చెప్పిన ప్రదేశంలోకి వెళ్లి చూడగా, నిజంగానే అమ్మవారి విగ్రహం కనిపించడంతో సంతోషంగా ఎడ్ల బండిపై విగ్రహాన్ని గ్రామానికి తరలించు చుండగా గ్రామ శివారులోని ఇప్పచెట్టు వద్దకు రాగానే బండి ఎంతకు ముందుకు సాగలేదు. గ్రామస్థులు ఎంత ప్రయత్నం చేసిన, ఫలితం శూన్యంగా మారింది. చెసేది లేక గ్రామస్థులు అమ్మవారిని అక్కనే నెలకొల్పి పూజలు చేశారు. నాటి నుండి నేటి వరకు గ్రామంలో కరువు కాటకా లు లేకుండా పాడి పంటలతో సుఖ:సంతోషాలతో ఉండసాగారు. కాగా అప్పటి గ్రామ పెద్దలు లింగారెడ్డి, బోంతయ్య, నాయబ్‌సాబ్, శివప్పలు ముందుకు వచ్చి నాల్గు బండ్లతో మొదటి సారి జాతర ఉత్సవాలను నిర్వహించారు. కాగా నేడు జిల్లాలోనే రెండవ పెద్ద జాతరగా పేరుగాంచింది. రెండవ రోజున అగ్ని గుండాలు, బోనాలు, మూడవ రోజున బండ్ల తిరుగుటతో ఆధికారికంగా జాతర ఉత్సవాలు పూర్తి కావాల్సిన, నాల్గవ రోజున పాచి బండ్ల ఊరేగింపులతో జాతర ఉత్సవాల కార్యక్రమం ముగింపు జరిపించడం గ్రామస్థులు ఆనావాయితీగా మారి వస్తుంది. ఈ యేడు సైతం భక్తులు ఆలయానికి ఆధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఈఓ మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.















# వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు






వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# నిత్య పూజలతో విరాజిల్లుతున్న జలహనుమాన్ ఆలయం

**కె.షణ్ముఖచారి (నర్సాపూర్ రిపోర్టర్)**



భక్తుల కోరికలు తీరుస్తు వారికి కొంగు బంగారమై ప్రతి నిత్యం ప్రత్యేక పూజలతో విరాజిల్లుతున్న జలహనుమాన్ ఆలయంలో వెలిసిన శ్రీప్రసన్నాంజనేయస్వామి దివ్య క్షేత్రం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ శివారులోని నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులో జలహనుమాన్ ఆలయంలో శ్రీప్రసన్నాంజనేయస్వామి కొలువైయున్నాడు. ఈ ఆలయ విశేషాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం... నర్సాపూర్ మండలంలోని పెద్దచింతకుంట గ్రామానికి చెందిన పత్రాల యాదాగౌడ్, పత్రాల ప్రభు గౌడ్ తమ అవసరం నిమిత్తం ట్రాక్టర్‌తో బెందడిరాయి తీసుకురావడానికి ఈ ఆలయ నిర్మించిన ప్రాంతానికి వెళ్లారు. అక్కడ బెం దడి రాయి తీస్తుండగా ఒక రాయి క్రింద జలం వచ్చినట్లు గమనించారు ఈ మండు వేసవీ కాలంలో ఈ అడవి శివారు ప్రాంతం లో రాయి కింద నీళ్ల పదన రావడమేమిటని ఆశ్చర్య పోయారు. కాగా ఆ రాయి కింద చిన్న గొయ్యి తీయగా ఆ గొయ్యిలో నీళ్ళు వచ్చాయి. ఇంత మండుటెండలో ఇక్కడ నీళ్ళు రావడమేమిటని వారు అందరు కలిసి గ్రామస్తులకు తెలియజేశారు.కాగా మరుసటి రోజు గ్రామస్తులందరు కలిసి వెళ్ళి చూడగా ఆ గొయ్యిలో నీళ్లు వస్తుండగా చుట్టు పక్క లకు నీటి పదను అయ్యింది. కాగా గుంత లో నుండి నీళ్ళు మొత్తం తీసివేసినా ఇక్కడ నీళ్ళు వస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. దీంతో ఇక్కడి ప్రాంతంలో ఏదో మహిమ ఉందని అనుకొని గ్రామానికి వెళ్ళి గ్రామ పెద్దలైన అప్పటి సర్పంచ్ బట్టు భుచ్చం రాజు, వడ్ల సుదర్శనాచారి లకు తెలిపారు. ఈమేరకు గ్రామాస్తులంతా కలిసి మాట్లాడి ఈ ప్రాంతంలో గతంలో హనుమాన్ ఆల యం ఉండేదని అక్కడకు వెళ్ళి చూశారు. ఆ గుంతలో నీళ్లను ఎంత తీసివేసినా మళ్లి వస్తుండగా అందరు ఆశ్చర్యానికి గురయ్యారు. కాగా గతంలో హనుమాన్ ఆలయం ఉందని కాగా ప్రస్తుతం దేవుడి మహిమతో ఈ ఎండకాంలో ఇక్కడ నీళ్ళు రావడం వల్ల ఇక్కడే హనుమాన్ ఆలయం నిర్మిద్దామని గ్రామస్తులందరు తీర్మాణించుకున్నారు. ఈ మేరకు ఆలయాన్ని చిన్నగా రేకుల షెడ్డు వేసి ఆంజనేయస్వామి విగ్రహాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ గుంతలోని జలాన్ని లేకుండా చేసినా జలం ఊటగా జలం వస్తున్నందున ఈ ఆల యాన్ని జలహనుమాన్ ఆలయంగా పేరు ను నిర్ణయించారు. అప్పటినుండి ఇప్పటి వరకు ఈ ఆలయంలో జలం ఉన్న గుంత ను గుండంగా మార్చారు ఈ గుండంలోని నీళ్లను సేవిస్తే పలు వ్యాదులు తగ్గుతాయని ప్రజలకు విశ్వాసం కలిగింది. ఈ జలంను సేవించి ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నార న్నది ప్రజల నమ్మకం దీంతో ఆ జల హను మాన్ ఆలయం దినదినాబివృద్ధి చెందగా భక్తులు ప్రజలు అధికసంఖ్యలో తరిలి వచ్చి ప్రత్యేక పూజలు చేసి తరిస్తున్నారు.

దినదినాబివృద్ధి చెందిన జలహనుమాన్ ఆలయం పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో వెలి సిన శ్రీప్రస్సన్నాంజనేయస్వామికి ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి అధ్వర్యం లో ఆలయ పూజారి రాధాకృష్ణశర్మ వేద మంత్రాలతో ప్రతినిత్యం శ్రీ ప్రసన్నాంజ నేయస్వామికి పూజలు చేయడంతో పాటు శనివారం, మంగళవారం రోజుల్లో ప్రత్యేక పూజలు,చందన లేపనం, పంచామృతాభి షేకం, అన్నదానా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

కాగా ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్‌లతో పాటు గ్రామ పెద్దల సహకారంతో ఈ ఆలయంను రేకుల షెడ్డు గా ఉన్న దానిని స్లాబ్ వేశారు. ఆలయం మందు గల గుండంను నిర్మిం చారు.

అన్న దానం కోసంఒక పెద్ద రేకులషెడ్డును దాతల సహకారంతో నిర్మించారు. తాగునీటి సౌక ర్యం కోసం బోర్‌వేయగా ఒక మిని వాటర్ ట్యాంక్‌ను నిర్మించి భక్తులకు తాగునీటి సౌకర్యం కలిగింది. అంతేగాక ప్రదాన రోడ్డు లో స్వాగత

(మిగతాది 18వ పేజీలో)










వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# అనంతం...అపూర్వం...శ్రీలక్ష్మీ అనంత పద్మనాభస్వామి ఆలయం




అనంత పద్మనాభ స్వామి ఆలయ గోపురం, ఆలయంలో కొలువున్న అనంత పద్మనాభ స్వామి

**శ్రీనివాస్, రిపోర్టర్, రామచంద్రాపురం**

భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతూ భక్తుల ఇలవేల్పుగా నిత్యపూజలందుకుంటున్న బ్రహ్మాండ నాయకుడు అనంత పద్మనాభుడు. రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలాఖరు నుంచి మార్చి మొదటి వారంలో అవకాశం, వీలును అనుసరించి 5 రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మున్సిపల్ పరిధిలోని 16, 17వ వార్డు కౌన్సిలర్లు ఒగ్గు సుచరిత కొమురయ్య, పట్లోళ్ల రవీందర్‌రెడ్డిలు స్వామి వారికి కళ్యాణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. గ్రామంలో ఆలయ నిర్మాణం ప్రారంభించినప్పటి నుంచి గ్రామంలో అన్ని శుభాలే జరుగుతున్నాయని, అభివృద్ధికి గ్రామం కేరాఫ్ అడ్రాస్‌గా మారిందని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు.

**ఆలయ చరిత్ర...**

వెలిమెల శ్రీలక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయానికి 400 సంవత్సరాల చరిత్రఉంది. నిజాం పాలనలోనే గ్రామంలో ఆలయాన్ని నిర్మించారు. నాలుగు శతాబ్దాల క్రితం వెలిమెలలో విద్యా అవకాశాలు లేకపోవడంతో గ్రామ పెద్దలు మేడ్చల్ ప్రాంతానికి చెందిన శ్రీలక్ష్మీ అనంత పద్మనాభస్వామి భక్తులైన వెంకట్‌రెడ్డి పంతులు గ్రామస్థులకు విద్యా బోధన చేసేందుకు ఒప్పించి పంతులుకు గ్రామంలో సౌకర్యాలు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రమైన వికారాబాద్‌లోని శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు ప్రతి ఏడు కాలినడకన ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శిం చుకునే వారు. వెంకట్‌రెడ్డి పంతులు వయసు మీదపడటంతో వికారాబాద్‌కు కాలినడకన వెళ్లే అవకాశం లేకుండా పోతుండటంతో ఇక తాను మీ చెంతకు రాలేనని, ఇదే చివరి దర్శనం అని తన స్థితిని స్వామి వారితో మొరపెట్టుకుని తిరుగు ప్రయాణంలో వెంకట్‌రెడ్డి పంతులు మెడలో పూలమాల సాలగ్రామం (విగ్రహం) పడింది. తన మెడలో పడిన సాలగ్రామంను ఇంట్లో ప్రతిష్టించుకుని నిత్యపూజలు చేస్తూ వచ్చారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు వెంకట్‌రెడిన పంతులతో జరిగిన విషయం తెలుసుకుని స్వామి వారికి గ్రామంలో ఆలయం నిర్మించి ఏటా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నారు.

**నిత్య పూజలు...**

లక్ష్మీ అనంత పద్మనాభస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయం 6 గంటలకు గోపూజ, వరుణ పూజ, మూలమూర్తికి విశేష అలంకరణ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనము, ఆచార్యాది రుత్విక్వరణం, ధ్వజారోహణం, నంది స్థాపనం, అంకురార్పణం, 10 గంటలకు యాగశాల ప్రవేశం, అగ్ని స్థాపనం, గణపతి హోమం, నవగ్రహాల హోమం, బ్రహ్మాది దేవత హోమాలు, విష్ణుహోమం, మహాలక్ష్మి హోమం, సుదర్శన హోమం, రాత్రి 7.25 గంటలకు స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తూ ఉంటారు. రెండవ రోజు ఉదయం 8గంటలకు సామూహిక విష్ణు పంచాయాతన హోమం, పవమాన హోమం, లక్ష్మి నరసింహా హోమం, సాయంత్రం 6 గంటలకు మహా పుష్పయాగం, చతుర్వేద రాజోపచారహో సేవ, మూడవ రోజు తెల్లవారు జాము 4.21 గంటలకు స్వామి వారి దివ్య రథోత్సవం, ఉదయం 8 గంటలకు చక్ర తీర్థ స్నానం, 10 గంటలకు మహా పూర్ణాహుతి మహాదాశీర్వచనం, ఆచార్యాది సాత్కారాలు, 12 గంటలకు స్వామి వారి విగ్రహాలకు 108 పూర్ణ కుంబాభిషేకం, సాయంత్రం 5 గంటలకు విగ్రహాలకు జలాదివాసం, ధాన్యాదివాసం, శయ్యదివాసం, ఫలాధివాసం పుష్పదివాసం, రాత్రి 8 గంటలకుచతుర్విధ రాజోపచార సేవ, తీర్థ ప్రసాద వితరణ, నాలుగవ రోజు ఉదయం 7.21 గంటలకు యంత్ర ప్రతిష్ట, ద్వజ విగ్రహా ప్రతిష్ట, విగ్రహాలకు సర్వాలంకరణ, సర్వదర్శనం, మహా పూర్ణాహుతి, బలి ప్రధానం, 12 గంటలకు మహాదాశీర్వచనం, ఆచార్య సత్కారం, తీర్థ ప్రసాద వితరణ, 5వ రోజు భోనాల ఉరేగింపుతో స్వామి వారి బ్రహ్మోత్సావాలు ముగుస్తాయి.

**ఉత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తాం:కౌన్సిలర్లు**

ప్రతి సంవత్సరం స్వామి వారి బ్రహ్మోత్సవాలను వైభంగా ఉత్సాహ భరితంగా నిర్వహిస్తామని మున్సిపల్ 16, 17 వార్డు కౌన్సిలర్లు సుచరిత కొమురయ్య, పట్లోళ్ల రవీందర్‌రెడ్డిలు వివరించారు. బ్రహ్మోత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలు, మండలాలు, జిల్లాల నుంచి 25వేలకు పైగా భక్తులు చేరుకుని స్వామి వారిని దర్శించుకుంటారన్నారు. బ్రహోత్సవాలకు చేరుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగు సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తామన్నారు. విద్య, వ్యాపార, ఉద్యోగం రీత్య ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన గ్రామస్థులు, అత్తారింటికి వెళ్లిన అడపడుచులు తమ పిల్లాపాపలతో ఉత్సవాలకు హాజరవుతూ ఉంటారన్నారు. 5 రోజుల పాటు పటాన్‌చెరు నుంచి వెలిమల గ్రామం వరకు ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందన్నారు.

## నిత్య పూజలతో విరాజిల్లుతున్న జలహనుమాన్ ఆలయం

(18వ పేజీలో)

కాక సంగారెడ్డి, పటాన్ చెరు. హైదరాబాద్, నర్సాపూర్‌తో పాటు తదితర ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చి శ్రీప్రసన్నాంజ నేయస్వామిని దర్శించుకొని తరిస్తున్నారు. ఈఆలయ అభివృద్ధికిగాను సర్పంచ్ గుండె శివకుమార్,ఆలయ కమిటీచైర్మన్ వడ్ల సుధాకర్ చారి. పత్రాల యాదాగౌడ్, పత్రాల ప్రభుగౌడ్, గుండె యాదయ్య, బిక్షపతిగౌడ్, వెంకటయ్య గౌడ్. తదితర గ్రామ పెద్దల సహకారంతో ఈజలహనుమాన్ ఆలయం అభివృద్ధికి నోచుకొని భక్తుల పాలిట కొంగుబంగారమై జలహనుమాన్ ఆలయంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి విరాజిల్లుతున్నాడు.
















# వాట్సప్‌తో హాయ్..ఫేస్ బుక్‌తో బాయ్..!

(ఉప్పు ఆనంద్‌కుమార్)

కుటుంబ వ్యవస్థ కొత్తపుంతలు తొక్కుతోంది.. ఒకప్పుడు ఉమ్మడిగా ఉండేవారు ప్రస్తుతం ఉద్యోగ ఉపాధి నిమిత్తం ఎవరిదారి వారు చూసుకుంటున్నారు. దీంతో ఏపండగకో, పబ్బానికో కలుసుకుంటున్నారు. స్మార్ట్ ఫోన్లు వచ్చిన తర్వాత సామాజిక మాధ్యమాల పుణ్యమా అని ప్రపంచంలో ఏ మూలన ఉన్నా పలకరించే అవకాశం వచ్చింది. వాట్సాప్, ఫేస్‌బుక్‌లో తమ కుటుంబాలకు ఓ గ్రూపు క్రియేట్ చేసుకుంటున్నారు. అనుక్షణం అన్‌లైన్‌లో ఉంటూ యోగక్షేమాలు ఒకరితోఒకరు తెలుసుకుంటున్నారు. దూరంగా ఉన్నా సోషల్‌మీడియా ఆలోటును ఎంతో కొంత తీర్చుతూ కుటుంబ వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తుంది..

(మిగతాది 20వ పేజీలో)




































# వాట్సఫ్‌తో హాయ్..ఫేస్ బుక్‌తో బాయ్..!

**(19వ పేజీ తరువాయి)**
**టేక్మాల్, ప్రభాతవార్త:**

భారతదేశం ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు, ప్రేమ ఆప్యాయత, అనుబంధాలకు పట్టుకొమ్మ అనడంలో సందేహం లేదు. ప్రపంచంలోనే భారత కుంటుబానికి ప్రత్యేక స్థానం ఉంది. పండు ముసలి ముత్తాత, జేజమ్మ, దగ్గర నుంచి అప్పుడే పుట్టిన మునిమనువల దాకా అంతా కలిసి ఒకే పొదరింట్లో ఉండే గొప్ప సంప్రదాయమే ఉమ్మడి కుటుంబం. అందులో ముత్తాత, తాతాలు, నానమ్మలు,పెద్దనాన్నలు, చెల్లుళ్ల, తముళ్ల, మరదళ్ల, వదినలు కోడళ్ల మనువలు మనువరాళ్ల ముని మనువలు ఇలా ఒక చిన్నపాటి ప్రపంచమే కనిపిస్తుంది. అందరు కలిసి పనులు చేసుకోవడం, తినడంతో ఎప్పుడు పండుగ వాతవరణం నెలకొంటుంది. కష్టాలను, సుఖాలను కలిసి పంచుకొవడంతో ఎంత పెద్ద ఉపద్రవం వచ్చిన ఒకరికి ఒకరు తొడుండి అంతా కలిసి ధైర్యంగా ఆ సమస ్యను ఎదుర్కుకునే వారు. ఉమ్మడి కుంటుబం సహకరించుకోవడం, సర్దుకోడం, పంచుకోవ డం లాంటి మనిషి మనుగడకు అవసరమైన గుణాలను నేర్పించేది. ఈకాలంలో కుటుంబ వ్యవస్థ కొత్తపుంతలు తొక్కుతూ అటువంటి కుంటంబ వ్యవస్థ కనుమరుగై పోతుంది.

**ఎవరి ప్రపంచంలో వారే..**

ప్రస్తుత కాలంలోఉద్యోగల కోసం.. వ్యాపారాల కోసం వేరే ప్రాంతాలకు కుటంబ సభ్యులతో విడి వేరే ప్రాంతాలకు వెళ్ళి స్థిర పడడంతో ఉమ్మడి కుంటుబాలకు దూరమయ్యారు. ఉమ్మడి కుంటుబాల నుంచి పరిస్థితులకు అనుగుణంగా వచ్చిన మార్పులతో వివాహాలను చేసుకొని వేరే కాపురాలు పెట్టడంతో ఉమ్మడి కుటుంబాలు చరిత్రగా మారుతున్నాయి. దీంతో వాట్స్ ఫ్‌తో హయ్..ఫేస్ బుక్‌తో బాయ్ అంటూ మాధ్యమిక పోకడలతో ముందుకు సాగుతున్నారు. పక్కన ఉన్నవాడు పిలిచిన పలకని సందర్భాలు చాల ఉన్నాయి.

ఫోన్ మోజులో క్షణం తీరిక లేక విలువైన సమయాన్ని సైతం వృధా చేస్తు అలా గడిపెస్తున్నారు. ఏది ఏమైనా స్మార్ట్ ఫోన్లు వచ్చిన తర్వాత సామాజిక మాద్యమాల పుణ్యమా అని ప్రపంచంలో ఏమారు ప్రాంతాల్లో ఉన్నా కనిపించి..పలకరించే అవకాశం లభిస్తుందని అని మాత్రం చెపోచ్చు.

# ఎనగండ్ల జెడ్పీహెచ్ఎస్‌లో పీటీఎం కార్యక్రమం నిర్వహణ

**కొల్చారం, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పీటీఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్ పాల్గొని 6, 7వ తరగతి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో ప్రొగ్రెస్ కార్డ్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యమ్రానికి సుమారు 80 నుండి 90 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటరాజు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులు ఇచ్చిన సూచనలు పాటిస్తూ పునశ్చరన చేసి వచ్చే విద్యా సంవత్సరం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ మంజుల కాశీనాథ్ మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున తల్లిదండ్రులు విద్యార్థులపై శ్రద్ధ పెట్టాలన్నారు. హిందీ ఉపాధ్యాయులు మొహియోద్దీన్ విద్యార్థులు మణికంఠ, కిరణ్య, లింగం, కీర్తనలకు ఉత్తమ ప్రతిభా పాటవాలకు బహుమతులు అందజేశారు. మన ఊరు మన బడి పనులపై చర్చించి త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ మంజుల కాశీనాథ్ సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

## ప్రతిభకు ప్రత్యేకం హత్నూర గురుకుల జూనియర్ కళాశాల

అన్వర్ హుసేన్ (ప్రభాతవార్త, హత్నూర )

గురుకుల విద్యాలయ సంస్థ జూనియర్ కళాశాలల్లో హత్నూరలోని డాక్టర్ బిర్ అంబేద్కర్ జూనియర్ కళాశాలది ప్రత్యేకస్థానం. సంస్థ ప్రారంభంలో ఏర్పాటు చేసిన గురుకుల కళాశాలల్లో ఒకకళాశాలను 1992 సంవత్సరంలో హత్నూరలో ఏర్పాటు చేశారు. కళాశాల అంచలంచేలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పోందింది.ఏంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన చరిత్రను కలిగి ఉంది. సంస్థ ఆశయాల సాధనలో హత్నూర అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాల లక్ష్యం సాదించిందని చెప్పవచ్చు. క్రమశిక్షనతో నాణ్యమైన విధ్యను అందించుతుండటంతో అందరు విధ్యార్థులు హత్నూరలోని గురుకుల కళాశాలలో చేరేందుకు మొదటి ప్రాధాన్యతను ఇస్తారు.హత్నూరలోని అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఎంపిసి, బైపిసి కోర్సులు ఉన్నాయి. ఓక్కో గ్రూపులో రెండు సెక్షన్‌లు ఉన్నాయి. ఎంపిసిలో రెండు సెక్షన్లు, బైపిసిలో రెండు సెక్షన్లు ఉన్నాయి. ఓక్కో సెక్షన్‌లో 40మంది విధ్యార్థులు ప్రవేశాలకు అవకాశాలు ఉంటాయి. మొదటి, ద్వితియ సంవత్సరాలకు సంబందించి మొత్తం 320సీట్లు ఉన్నాయి. విధ్యార్థుల ఎంపిక అన్‌లైన్ ప్రవేశ పరీక్ష నిర్వహించి ప్రతిభ ఆధారంగా సీట్ల కెటాయింపు ఉంటుంది.ప్రవేశం పొందిన విద్యార్థులు ఉచిత భోజనం,వసతి,బట్టలు, పుస్తకాలు, కంప్యూటర్ శిక్షణ,కాస్మోటిక్ చార్జీలు వంటి సౌకర్యాలు అందిజేస్తుంది రాష్ట్రప్రభుత్వం.ప్రతి విధ్యార్థిపై ప్రత్యేక శ్రద్ద చూపుతుండటంతో విద్యార్థులు వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తుంటారు.సుమారు ఇరవై ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన కళాశాలలో కళాశాల భవనం,వసతి గృహం విశాలమైన క్రీడమైధానం, గ్రంథాలయం, కంప్యూటర్ శిక్షణ కేంద్రం వంటి సౌకర్యాలు ఉన్నాయి. హత్నూర గురుకుల కళాశాల విధ్యార్థులు చదువులలో ఉత్తమ ప్రతిభ చూపడంతో పాటు, క్రీడలలో మంచి ప్రతిభ చూపారు. ప్రతి సంవత్సరం గురుకుం సంస్థ నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడలలో మొదటి బహుమతులు సాదించారు. కబడ్డీ, వాలీబాల్ క్రీడలలో, రాష్ట్రస్థాయి జట్టుకు ఇక్కడి విధ్యార్థులు ఎంపిక య్యారు. రాష్ట్రప్రభుత్వం కొత్త గురుకులలా ఏర్పాటు చేస్తూన్నప్పటికి హత్నూరలోని గురుకుల జూనియర్ కళాశాలకు ప్రతిభలో సాటిరాలేక పోతున్నారు.ఏర్పాటు ప్రారంభం నుండి మంచిఫలితాలతో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ చూపడం ఇక్కడి విధ్యార్థులకు అలవాటుగా మారిందంటారు ఇక్కడి అధికారులు.ఇక్కడ చదువుకున్న చాలమంది విధ్యార్థులు ప్రస్తుతం ఉన్నతస్థానాలలలో ఉన్నారని కళాశాల అధికారులు చెప్పారు. ప్రతిసంవత్సరం నీట్,జెఇఇ, ఎంసెట్ లాంటి పోటీపరీక్షలకు ప్రతిసంవత్సరం ప్రత్యేకశిబిరాలను ఏర్పాటు చేయడం ఇక్కడి కళాశాల ప్రత్యేకత.





















# వనదుర్గా క్షేత్రానికి పర్యాటక శోభ

**ఏడుపాయాల అభివృద్ధికి రూ.100 కోట్లు.. మాస్టర్ ప్లాన్ అమలుతో ఆలయ అభివృద్ధి.. భక్తుల సమస్యలు గుర్తించే పనులు**

**పాపన్నపేట, ప్రభాతవార్త**

తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాతే ఆలయాలు పునరుద్ధరణకు నోచుకుం టూ ఆధ్యాత్మిక, పర్యాటక క్షేత్రాలుగా రూపుదిద్దు కొంటు న్నాయి. గత పాల కుల కాలంలో దేవాలయాలను పట్టిం చుకున్న పాపాన పోకపోవడంతో ఆల యాలు పునరు ద్ధరణకు నోచుకోకపోగా ఆలయాలు కుంటుపడి పోయాయని తలంచి ముఖ్యమం త్రి కేసీఆర్ సాధిం చుకున్న రాష్ట్రంలో ఆలయాల అభివృ ద్ధికి పెద్దపీ టవేసి ఆలయా లను పున రుద్ధరించి ఆలయాలకు విచ్చేసే భక్తులకు సకల సౌక ర్యాలు కల్పించడమే కాకుం డా ఆధ్యాత్మిక, పర్యాటక క్షేత్రాలుగా తీర్చిదిద్దాలన్న తలంపుతో ప్రత్యేక నిధు లు కేటాయిస్తూ ఆధ్యాత్మిక క్షేత్రాలను పర్యాటక క్షేత్రాలుగా ఏర్పాటు చేసేం దుకు కోట్లాది రూపాయల నిధులను కేటాయించడంతో పుణ్య క్షేత్రాలు ఆధ్యా త్మికత, పర్యాటక క్షేత్రాలుగా రూ పుది ద్దు కొంటున్నాయి.

ఎంతో ఘన చరిత్ర గల ఏడు పాయల వనదుర్గా భవాని క్షేత్రం తెలంగాణ లోనే రెండవ అతి పెద్ద పుణ్య క్షేత్రంగా విరాల జిల్లుతున్న ఏడు పాయల వన దుర్గా భవాని పుణ్య క్షేత్రానికి రాష్ట్ర ప్రజలే కాక పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని మొక్కు కొంటూ మొక్కులు చెల్లించుకొం టూ ఉంటారు. అంతే కాకుం డా ప్రతి యేడు మ హాశివరాత్రి పర్వ దినానీన పురస్కరిం చుకొని ఏడుపా యలలో మ హా జాతర ఉత్స వాలు నిర్వ హిస్తూ ఉం టారు. ఈ ఉత్సవా లను రాష్ట్ర నలుది క్కుల భక్తులే కాకుం డా పొరుగు రాష్ట్ర భక్తులు లక్షలాదిగా తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకొం టూ ఉంటారు. అయితే భక్తులు కోరికలు తీర్చే కొంగుబంగారు తల్లిగా విరాజిల్లుతున్న అమ్మవారి క్షేత్రాన్ని దర్శిం చుకునేందుకు విచ్చేసి భక్తులకు విడది గృహాలు తగినన్ని లేక పోగా, కనీస వసతులు లేక పోవడంతో భక్తులు పడరాని పాట్లు పడుతున్నారు. ఈ విషయం గమనించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సిఎం దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఏడుపాయల క్షేత్రాన్ని పర్యాటక క్షేత్రంగా ఏర్పాటు చేసేందుకు 100 కోట్ల నిధులు కేటాయించనున్నట్లు ప్రకటిం చడంతో ఆలయ అభివృద్ధితో పాటు ప్రత్యేక నిధులతో భక్తులకు ఇక్కట్లు తీరనున్నాయి.













# వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# గజగట్లపల్లిలో కొలువైన శ్రీవేంకటేశ్వర స్వామి

**అయిరెని సంతోష్‌గౌడ్ (వార్త విలేకరి), చిన్నశంకరంపేట మండలం**

గజగట్లపల్లిలో ఉగాది పర్వదినం శ్రీ శోభకృత్ నామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి బుధవారం నుండి నాలుగు రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల వెడుకల ఆలయ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఘనంగా జరుగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల వెడుకలను పురస్కరించుకోని శ్రీ వెంకటేశ్వర ఆలయం రంగురంగులతో, విద్యుత్ దీపాలంకరణతో చూడముచ్చట గోల్పే విధంగా ముస్తాబు చేస్తారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకోని ఉగాది పర్వదినాన శ్రీ వెంకటేశ్వర స్వామివారికి బండ్ల ఉరెగింపు, రుష్వక్షేణ ఆరాదన పుణ్యావచనం రక్షబందన్ మృత్యు సంగ్రాహరణం, ప్రతిష్ట ద్వజారోహణం, దేవత అంకురారోహనం, ఋుత్వికుల దీక్షా ధారణ, హోమ, బలిహరణం కార్యక్రమాలు, గ్రామ దేవతలకు బండ్ల ఉరెగింపు, బోనాలు, రెణుక ఎల్లమ్మ వీది నాటకం హోమం, శ్రీదేవి, భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, మద్యాహ్నాం అన్నదాన కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం సేవా కార్యక్రమాలు కోలాటాలు, బజన కార్యక్రమాలు జరిపిస్తారు. పూర్ణాహుతి, సాయంత్రం చక్రతీర్థం, తదుపరి నాగవెల్లి, సప్తవరణ పూజలు, ఎకాంత సేవతో ఈ బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

### ఆలయ చరిత్ర...

ఈ బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం రోజునుంచి ప్రారంభవుతాయి. గజగట్లపల్లి గ్రామంలో 400 ఎళ్ళ నాటి పురాతన వెంకటేశ్వరస్వామి వారు నిత్యం భక్తులచే పూజలు అందుకుంటున్నాడు. ఈ ఆలయ గర్భగుడిలో అలువేలుమంగ సహితంగా కోలువైన వేంకటేశ్వరుడు భక్తులపాలిట కోంగు బంగారంగా కోలుస్తున్న భక్తులచే నిత్యం పూజలు అందుకుంటున్నాడు. దీంతో ఈ ఆలయాన్ని మరింత అబివృద్ధి పర్చాలనే కృతనిశ్చయంతో గ్రామస్దులు తీసుకున్న నిర్ణయాన్ని స్దానికులు, భక్తులు అభినందిస్తున్నారు. ఇందుకు అవసరమైన నిధులను సమకూర్చుకోనే మార్గం ఎర్పడి దినదినాబివృద్ధి చెందుతుంది. అనాడు శ్రీ వెంకటేశ్వర స్వామి అలయానికి వున్న 6 ఎకరాల సాగు భూమిని నీటి వనరులు లేక నిలిచిపోయింది. దీంతో కోన్ని సంవత్సరాల కిందట గ్రామ ప్రజలు ఐక్యంగా బోర్లు వెయించి భూమిని మళ్ళి సాగులోకి తీసుకువచ్చారు. దీంతో ఆ సాగు భూమి ప్రతి యేటా వేలం ద్వారా అదే గ్రామ రైతులకు కౌలుకు ఇవ్వడం ప్రారంబించారు. ఇదే క్రమంలో ప్రతి సంవత్సరం రుపాలయలు లక్షవరకు ఆదాయం సమకురుతుంది. ఈ నిధుల ద్వారా అర్చకుని జీతాబత్యాలతో పాటు ఆలయం అభివృద్ధికి మార్గం సగమమైంది. ఆలయ అబివృద్ధికి ఓ కమిటిని కూడా ఎర్పాటు చెసి నిర్వాహణ, నిర్మాణ పనులు చేపట్టారు. దీంతో ఉగాది పర్వదినం సందర్భంగా నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఏటా ఉత్సవాల ఆరంభం నుంచి ముగిసే వరకు గ్రామంలో మద్యం, మాసం నిషేదం అమలవుతుంది. గ్రామ శివారులోని దక్షిణ ప్రాంతంలో అటివి ప్రాంతంలోని సోరంగమార్గంలో వేలసిన వెంకటేశ్వరుని అంశతో వేలసిన ఆలయం వద్ద సైతం ఉత్సవాలు జరుపుటకుంటున్నారు. నాలుగు రోజుల పాటు అలంకరించిన ఎడ్ల బండ్ల ఊరెగింపు, మహిళల బోనాలు, హోమాలు విశేష పూజలతో



ఆధ్యాత్మిక సందడి తోణికిసలాడుతుంది.

## అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల

**కె. షణ్ముఖచారి, రిపోర్టర్**



బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల

**నర్సాపూర్ ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌కు అతి చేరువలో ఉన్న నర్సాపూర్‌లోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది విశ్వవిద్యాలయం దిశగా వడివడిగా అడుగులు వేస్తు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరంగా మారింది. ఈ మేరకు ఈ జిల్లాతోపాటు జంటనగరాలకు చెందిన విద్యార్థులకే కాకుండా పొరుగు జిల్లాలకు చెందిన అనేక మంది గ్రామీణ విధ్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తు వారి ఉజ్వల బవిష్యత్తుకు బాటలు వేస్తుంది. విష్ణ విద్యాసంస్థల అధిపతియైన కెవి. విష్ణ రాజు సైతం అధునాతన సౌకర్యాలను ఎప్పటికప్పుడు విశేష సహకారం అందిస్తున్నందున విద్యార్థులు అసమాన ప్రతిభను చాటుతూ కళాశాలకు మరింత కీర్తిని తెస్తున్నారు. ఇందులో బాగంగా దేశ, విదేశాల్లో ఉద్యోగ ఉపాధీ అవకాశాల్లో నర్సాపూర్‌ప్రాంతాన్ని అగ్రగామిగా నిలుపుతుండటం విశేషమని చెప్పవచ్చు. ఇంత ప్రాధాన్యత సంతరించుకున్న బివిరాజు ఇంజనీరింగ్ కళాశాల పై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం...1997 సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంతానికి చెందిన భూపతిరాజు, వెంకటపతిరాజు విధ్యాదానం చేయాలన్న గొప్ప సంకల్పంతో ఉమ్మడి రాష్ట్ర రాజధానిగా ఉన్న హైదరాబాద్‌కు చేరువలో గ్రామీణ ప్రాంతమైన నర్సాపూర్‌ను ఎంచుకున్నారు. ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసి ఉన్నత విద్యను సామాన్య, మధ్యతరగతి విద్యార్థులకు అందించేందుకు నేడు భారత ఉప రాష్ట్రపతిగా ఉన్న అప్పటి కేంద్ర గ్రామీణాబివృద్ధిశాఖ మంత్రి వెంకయ్యానాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. నాటినుంచి నేటి వరకు ఈ విద్యాసంస్థ దినదినాభివృద్ధి చెందుతూ జెఎన్‌టియూలో టాప్‌గా నిలుస్తు అటానమస్ పొందింది. అంతేగాక జాతీయ స్థాయి ర్యాంకులు, అత్యధిక ప్లేస్‌మెంట్స్ సాధిస్తు విధ్యార్థుల ఉజ్వల బవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది. దీంతో ఈ ఇంజనీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలోఅధునాతన సౌకర్యాలతో కూడిన బివిఆర్ఐటికళాశాలకు మొదటి ప్రాధాన్యత నిస్తుండటంతో ఇక్కడ సీట్ల భర్తీకి విపరీతమైన పోటీ నెలకొంది. అందుకు తగ్గట్టుగానే విద్యాభోదనా చేస్తున్నందున విధ్యార్థులు జాతీయ, (మిగతాది 24వ పేజీలో)





















# కులవృత్తి దారులకు ఆదరణ కరువు

(జి.నరి ్స ంలు, నర్సాపూర్ రూరల్)

గ్రామాల్లో వివిధ కులవృత్తిదారులకు ఆదరణ కరువయ్యింది. కాగా పనులు లేక వారి బతుకులు బజారున పడ్డాయి. ఈమేరకు తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు వినతి చేస్తున్నారు.ఈ మేరకు గ్రామాల్లో వడ్రంగి, కమ్మరి,అవుసుల, కుమ్మరి, దర్జి,బుట్టలు అల్లుకునే వారు వంటి కులవృత్తిదారులకు గ్రామాల్లో పనులు లేకఆదాయ వనరులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వడ్రంగి, కమ్మరి కులవృత్తి వారికి గ్రామాల్లో వ్యవసాయ పనిముట్లు తయారు చేసి రైతులకు అందిస్తే వారు పంటలు పండించిన అనంతరం వారికి ధాన్యం ఇచ్చేవారు. కాగా ప్రస్తుతం రైతులు నాగళ్ళకు బదులు ట్రాక్టర్‌లు వాడకంతో వీరికి పనులు లేకుండా పోయాయి,అవుసుల కులవృత్తివారికి బంగారం పనులు లేక వలసలు వెలుతున్నారు. అయితే పట్టటణాల్లో పాన్‌బ్రోకర్‌ల షాప్. బంగారు షాప్ లలో బంగారు నగలు, చివరకు పుస్తె మట్టెలు కూడ రెడిమెడ్‌గా బజార్‌లో దొరుకుతున్నాయి. దీంతో వీరికి పనులు లేవు, దర్జీలకు పనులు లేకుండ రెడిమెడ్ బట్టలు వస్తుండగా ఎవ్వరు దస్తులను కుట్టించుకోక పోవడం వల్ల పనులు దొరకడంలేదు, కుమ్మరి, బుట్టలు అల్లుకునే కులవృత్తి వారికి రెడ్‌మెడ్‌గా ప్లాస్టిక్‌వస్తువులు బజార్‌లో విరివిగా దొరకడం వల్ల పనులు లేకుండా పోయాయి, దీంతో వారి బతుకులు అగమ్యగోచరంగా మారి ఈ కుల వృత్తి దారుల బతుకులు బజారున పడ్డాయి. కార్పోరేట్ సంస్థలు అన్ని రకాల వస్తువులను తయారు చేయడంవల్ల అవికాస్త బజారులో విరివిగా దొరకడం వల్ల ఈ కులవృత్తి దారులకు ఆదరణ కరువయ్యింది. దీంతో ఈ కులస్తులకు ఎటువంటి పనులు గ్రామాల్లో దొరకకపోవడంతో వారు వలసలు వెళ్ళిఇతర వ్యాపారాలసంస్థల్లో కూళీలుగా చేరి తమ బతుకులను వెళ్లదీసుకుంటున్నారు. గతంలో నైతే ఈ కులవృత్తిదారులకు ఎంతో ఆదరణ ఉండగా కుటుంబా లనుపోషించుకున్నారు కాగా ప్రస్తుతం పెద్దపెద్ద కార్పోరేట్ కంపెనీలు వచ్చి ఈ కులవృత్తి దారుల నోట్లో మట్టిని కొట్టాయి.వేరే ఇతర పనులురాక కూలీ లుగా తయ్యారవుతూ గ్రామాల్లో పనులు దొరకక అకలితో అలమటిస్తు న్నారు ఈ వడ్రంగి, కమ్మరి కులవృత్తి దారులు. గతంలోనైతే గ్రామాల్లో ఇండ్లు కట్టె పనులు, ఎడ్లబండ్లు తయారు చేసే పనులు విరివిగా దొరి కేవి కాగా ప్రస్తుతం అవిఎడ్లబండ్లు, కట్టెతో ఇళ్లు కట్టెవి కనబడుటం లేదు. దీంతో తమ బతుకులు అధ్వాన్న స్తితికి చేరుకున్నాయి. ఈ మేరకు ఈ కులవృత్తిదారులను ప్రభుత్వం ఆద రణ చూపి ఆర్తికంగా ఆదుకోవాలని ఈ కులవృత్తిదారులు ప్రభుత్వానికి వినతి చేస్తున్నారు. అంతేగాక బ్యాంక్ ల్లో సైతం తమకు తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.అయితే గొల్లకుల వృత్తి దారులకు గొర్రెల పంపిణీ, చేనేత కులవృత్తివారికి రుణసదు పాయం, ముదిరాజ్ కులస్తులకు చేపల పెంపకం వంటి సంక్షేమ పథకాలు రుణాలు ఈ కులాల వారికి బ్యాంక్ రుణాలు అందిస్తుండగా తమ కులస్తులకు ఎందుకు ఇవ్వడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటి వరకు తమ కులస్తులకు ఎటువంటి సంక్షేమ పథకాలు, రుణాలు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ కులవృత్తిదారులు కోరుతున్నారు..







## అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల

(23వ పేజీ తరువాయి)

అంతర్జాతీయస్థాయి పోటీల్లో తమదైన ప్రతిభను కనబరుస్తు నర్సాపూర్ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేస్తుండటం విశేషం.విద్యార్థులతో మమేక మయ్యే చైర్మన్ దేశ ప్రగతికి పల్లెలు పట్టుకొమ్మలైతే వాటిని అందించుటలో యువత ,విధ్యార్థుల పాత్ర కీలకమని బావించే ఈ కళాశాల చైర్మన్ కెవి.విష్ణురాజు వారితో మమేకమవుతుండటంవల్ల కళాశాల అభివృద్ధికి మూలమవుతుంది. ముఖ్యంగా తాత స్వర్గీయ బివి.రాజు ఆశయ సాధన కోసం అహర్నిషలు శ్రమిస్తు విద్యార్థులకు ఎపడికప్పుడు అధునాతన పరిజ్ఞానాన్ని అందించుటలో కెవి.విష్ణురాజు అనిర్వచనీయమైన కృషిని చేస్తున్నారు.ఆయన ప్రత్యేక చొరవ ఫలితంగానే ఈ కళాశాల విద్యార్థులు సైతం తమ తల్లిదండ్రుల ఆశలు నెర వేర్చడానికి అంకిత బావంతో విద్యాభ్యాసం చేస్తు సత్ఫలితాలను అందుకుం టున్నారు. అనేక మంది విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పని చేయడంతోపాటు స్వంతగా పరిశ్రమలు ఏర్పాటు చేసి వందలాది మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదగడం ఈకళాశాల విధ్యార్థుల గొప్పతనానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.విశ్వవిద్యాలయం దిశగా అడుగులు. జాతీయ, అంతర్జాతీయ స్తాయిలో విశేష గుర్తింపు పొందిన బివి రాజు ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కెవి.విష్ణురాజు ధృఢ సంకల్పంతో విశ్వవిద్యాలయం దిశగా అడుగులు వేస్తుంది.ఇప్పటికే అనేక ప్రత్యేకతలు సంతరించుకున్నకళాశాల ఈ మహోత్తర ఘట్టానికి శ్రీకారం చుట్టడానికి సమాయత్తం మవుతుంది అది త్వరలో సాకారం కాగలదని ఆశిద్దాం....









# వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు












**జాతిరత్నాలు సినిమాతో టాలీవుడ్‌లో జోగిపేటకు ప్రత్యేక గుర్తింపు**

**- ఇప్పటికే పలు షార్ట్ ఫిలిమ్స్ షూటింగ్..**

మున్ముందు మరిన్ని సినిమా షూటింగ్‌లు జరిగే అవకాశం! జోగిపేట ఒక్క ఐడియా జీవితాన్నే మార్చే స్తుందన్నట్లుగా ఒకే ఒక్క సినిమాతో జో గిపేట పట్టణం తెలుగు సినిమా ఇం డస్ట్రీలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. షూటింగ్ సమయంలో ఏమాత్రం గుర్తిం పులేని ఆర్టిస్టులు ఉండటంతో పెద్దగా ఎవ రూ పట్టించుకోకపోగా, సినిమా విడుదలై భారీ సక్సెస్‌ను సాధించటంతో ఒక్కసా రిగా జోగిపేట పట్టణానికి మంచి గుర్తింపు లభించింది. దీంతో మిగతా ప్రాంతాలనుం చి జోగిపేటకు వచ్చినవారు జోగిపేటలోని క్లాక్‌టవర్ వద్ద ఫోటోలు దిగటం ఇక్కడ ఇప్పుడు సర్వసాధారణం అయిపోయింది. ఇదంతా ఒకే సినిమా

**(మిగతాది 30వ పేజీలో)**













# వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు












## వేసవి సెలవులను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంఇవో

**కొల్చారం, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కొల్చారంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయల సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి మండల విద్యాధికారి నీలకంఠం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గణేష్‌రెడ్డి, మండల నోడల్ అధికారి నర్సింలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నీలకంఠం మాట్లాడుతూ వేసవి సెలవులను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని, గత తరగతుల్లోని పాఠ్యాంశాలను పునశ్చరణ చేయాలని సూచించారు. తల్లిదండ్రులకు పలు విషయాల్లో మార్గ నిర్దేశనం చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


















**వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు**

# నాయకుడైన... క్రీడాకారుడు

## - నాడు ఆటల్లో ధీరుడు...నేడు ప్రజా సేవకు అంకితం
## - చౌటకూరు ఉప సర్పంచి నాగయ్య ప్రస్థానం...!

**చౌటకూరు**

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు...చదువుల్లో రాణించినా...క్రీడల్లో సత్తాచాటినా చివరకు సేవ చేయాలన్న సంకల్పమే అతనిది. ఉద్యోగ అవకాశాలు వచ్చినా కాదనుకున్నారు. ఎంచుకున్న లక్ష్యం వైపు కదిలారు. నాయకుడిని కావాలన్న సంతల్పంతో ఎన్నికల్లో పోటీకి తహతహలాడేవారు. అవకాశం కోసం ఎదిరి చూశారు. తొలిసారిగా వార్డు మెంబరయ్యారు. మల్లి విడతల్లో సర్పంచి స్థానాకి ఉవ్విలూరినా... మహిళ రిజర్వేషన్ రావడంతో వెనక్కి తగ్గినా...వార్డు బరిలో నిలిచి గెలిచి ఎట్టకేలకు ఉపసర్పంగా ఎంపికై తన జీవితమంతా సేవకే అంకితమంటున్న చౌటకూరు ఉప సర్పంచి నాగయ్యపై కథనం...!

(మిగతాది 30వ పేజీలో)















# ప్రజల మనసును చూరగొంటున్న నీలం మధు...

## ఎన్ఎంఆర్ యువసేన ద్వారా సేవా కార్యక్రమాలు....

## దేవాలయాలు, మసీదులు, చర్చిలకు విరాళాలు...

## పేద ప్రజలకు ఎల్లవేళలా ఆర్థిక సహాయాలు..

### నేనున్నానంటూ అభయమిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

**పటాన్‌చెరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** చరిత్ర సృష్టించేవాడు ఎప్పుడూ మాటలు చెప్పరు. చేతలతో చేసి చూపిస్తాడు, ఒకడిగానే వస్తాడు ఒకటిగానే నిలబడతాడు. ప్రజాసేవయే తుది శ్వాసగా, వారి క్షేమమే పరమావధిగా నిలబడుతూ రాజా అభిమానం ఉంది అందరివాడిగా ప్రజల గుండెల్లో గుడికట్టుకుంటున్నాడు. అచ్చం అలాంటి స్వభావం ఉన్న వ్యక్తి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్. నీలం మధు చేపట్టిన ప్రతి కార్యం అసమానమైనది. ప్రజాశ్రేయస్సు కోసం, ప్రజల చేత ఆశీర్వదించబడి కీర్తించబడుతున్నారు. కొన్నేళ్లుగా నిరుపమాన సేవ చేస్తూ గొప్ప దాతృత్వం ప్రదర్శిస్తున్నాడు. ఆపద వచ్చిన ప్రతి గడప తట్టి, అధైర్యపడే ప్రతి గుండెకు నేనున్నానని ధైర్యం ఇచ్చి వారికి ఆర్థిక స్వాంతన కల్పిస్తున్నాడు. ఫలితంగా సకల జన నాయకుడిగా కీర్తించపడుతున్నాడు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరికీ నేనున్నానంటూ నీలం మధు స్నేహహస్తం అందిస్తున్నారు. ఉదయం లేచింది మొదలు తనను గిలిపించిన గ్రామ ప్రజల బాగోగులు చూస్తూనే నియోజవకర్గంలో అన్ని ప్రాంతాల నేతలతో మమేకం అవ్వడం, సాధక బాధకాలు వినడం, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నాడు. ప్రాధాన్యత బట్టి తన దగ్గరికి చేయూత కోసం వచ్చిన ప్రతి మనిషికి లేదనకుంటా సహాయం చేయడం...ఇదే నీలం మధు ముదిరాజ్ నిత్యకృత్యంగా చేసే కార్యం. అంతేకాక కొన్ని కొన్ని సందర్భాల్లో రాష్ట్రంలో న్యాయ ప్రాంతాల నుండి నీలం మధు చేయూత కోసం వచ్చి తమకు వచ్చిన ఆపదను చెప్పుకొని అన్న అనగానే చలించిపోయి క్షణంలో సహాయం చేసే గుణం ఆయనది. ఆపద ఉన్నవారు సహాయం కోరి మధు దగ్గరకు వెళితే, సహాయం చేయకుండా ఉట్టి చేతులతో పంపడు అనేంతల నీలం మధు ముదిరాజ్ దాతృత్వ సేవలు దశదిశల వ్యాపించి ఆపదమొక్కులవాడగా అందరి నోళ్లల్లో నానుతూ ప్రజల కష్టాలను తీర్చుతూ, జనం మెచ్చిన నేతగా సకల జన నాయకుడిగా పేరు తెచ్చుకుంటున్నాడు.

**ఎంత ఎదిగిన ఒదిగి ఉండుట....**

దినదినాభివృద్ధి చెందుతూ సకల జననాయకుడిగా ఎదుగుతూ సబ్బండ వర్గాల చేత కీర్తించబడుతూ ప్రత్యర్థులకు అందని ఎత్తుకు ఎదిగి ఒదిగి ఉండే స్వభావం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ వ్యక్తిత్వం. ఎంపీటీసీగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి చిట్కుల్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై, నియోజకవర్గ నేతగా, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడిగా ఎదిగిన గర్వం ప్రదర్శించని నాయకునిగా పిలవబడుతున్నాడు. తన దగ్గరకు వచ్చే ప్రతి వ్యక్తిని పలకరించి, వారి కష్ట సుఖాలను విని అర్థం చేసుకొని వినయంగా తోచిన సహాయం చేస్తూ వారికి అండగా నిలుస్తున్నాడు. బీఆర్ఎస్ పార్టీలో అవివాదస్పద నాయకుడిగా ముద్ర చేసుకున్న నీలం మధు ముదిరాజ్ నాయకత్వాన్ని పటాన్‌చెరు నియోజకవర్గం కోరుకుంటుంది.

**ఆధ్యాత్మికతలో ఆదర్శప్రాయుడు....**

దేవుడు ఒక్కడే..అన్ని మతాల సారాంశం ఒక్కటేనని గట్టిగా విశ్వసించే నీలం మధు ముదిరాజ్ విరివిగా సర్వమత ప్రార్థనలో పాలుపంచుకుంటాడు. అన్ని మతాల ప్రార్థన మందిరాల ఉద్దీపనకు, వాటి అభివృద్ధికి నిత్యం కృషి చేస్తుంటాడు. ఇలా నియోజకవర్గంలో ఎన్నో దేవాలయాలు, మసీదులు, ప్రార్థన మందిరాలకు ఆర్థిక సహాయాలు చేసి ఔరా....అనిపించుకుంటున్నాడు. ఇక గ్రామ దేవతల గుళ్లకు, మసీదులు, చర్చీల జీవనోద్ధరణ కార్యక్రమాలకు విరివిగా విరాళాలు ఇవ్వడం, అయ్యప్ప భక్తులకు, హనుమాన్ భక్తులకు, భవాని భక్తులకు అన్న సంతార్పణ కార్యక్రమాలకు విరాళాలు ఇవ్వడం నీలం మధు విరివిగా చేస్తూ ఆధ్యాత్మిక భావనలో మునిగిపోతాడు. సహస్ర కలశ అయ్యప్ప పడిపూజ, శివోహం కార్యక్రమం ఇటీవలి కాలంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో హైలెట్‌గా నిలిచాయి.

**యువతకు మార్గదర్శి నీలం మధు.....**

నీలం మధు ముదిరాజ్ చేస్తున్న సంఘ సేవకు నియోజకవర్గ యువత ముగ్ధులై జై మధన్న..అని కీర్తిస్తున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన ఎన్ఎంఆర్ యువసేన స్థాపింపబడి, ఎన్ఎంఆర్ యువసేన ద్వారా ఆయా గ్రామాల్లో, పట్టణాల్లో, వార్డుల్లో సేవా కార్యక్రమాలు కొనసాగింపబడుతున్నాయి. నీలం మధు యువత గుండెల్లో కొలువై ప్రశంసలు అందుకుంటున్నాడు. నీలం మధు ముదిరాజ్‌ను నమ్ముకున్న ప్రజలకు ఆపద వస్తే దేవుడైన వస్తాడో లేదో కానీ నీలం మధన్న తప్పకుండా వస్తాడు అంటూ సోషల్ మీడియాలో యువత ప్రశంసించడం ఆయనను ఆదరిస్తున్న వైనం కొట్టొచ్చినట్లు స్పష్టమవుతుంది.












# వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు










## న్యాయకుడైన... క్రీడాకారుడు

(28వ పేజీ తరువాయి)

### చిన్నప్పటి నుంచే...

చౌటకూరు గ్రామ ఉప సర్పంచి నాగయ్య చిన్నప్పటి నుంచి ఆటల్లో చురుకుగా పాల్గొనే వారు. ఒకవైపు చదువులో ప్రతిభ కనబరుస్తూ.. మరో వైపు ఆటలంటే తనకు రెండో స్థానంగా భావించేవారు. ఐదో తరగతి నుంచి పాఠశాలలో నిర్వహిం చే కబ్బడ్డీ, ఖోఖోల్లో పాల్గొని ఉత్తమంగా నిలుస్తూ అందరి మన్ననలతో పాటు బహుమతులు అందుకునే వారు. అటు తరువాత మండల స్థాయిలో జరిగే పోటీలకు వెళ్లేవారు. ప్రాథమిక నుంచి ఉన్నత పాఠశాల వరకు గ్రామంలోనే ఉండటంతో పదో తరగతి వచ్చే వరకు ఏకంగా రాష్ట్ర స్థాయి క్రీడల్లో ఆడటం మెదలు పెట్టారు. ఇలాంటి సమయంలోనే ఆయన మనస్సు పూర్తిగా ఆటలతో పాటు రాజకీయా లపైకి మల్లింది. అప్పటి నుంచే కొన్ని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొం టూనే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని వరంగల్, నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి, హైదరా బాద్, చిత్తూరు, అనంతపూర్ తదితర జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి కబ్బడ్డీ, ఖోఖో పోటీల్లో పాల్గొన్నారు. అన్నింటిలోనూ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో జిల్లాను నిలిపిన క్రీడాకారు డిగా ఖ్యాతి గడించారు. 1996-97లో చంద్రబాబు నాయుడు ముఖ్యమం త్రిగా ఉన్నప్పుడు రాష్ట్రస్థాయి కబ్బడీ సీఎం కప్ హైదరాబాద్‌లో నిర్వహిం చగా మెదక్ జిల్లా తరు పున పాల్గొన్నారు. బీఆర్ అంబేద్కర్ స్టేట్‌మీట్ లోనూ పాల్గొని సత్తాచాటారు. తరువాత బెంగ్లూరు, తమిళనాడులో జాతీయ స్థాయి లో కబ్బడ్డీ టోర్నమెం టులో ఉమ్మడి మె దక్ జిల్లా తరుపున ఆడారు. రాజకీ యాలపై ఉన్న ఆసక్తితో ఉద్యోగ ప్రయ త్నాలు చేయక...గ్రామంలోనే వ్యవసాయం చేస్తూ ఎన్నికల్లో పోటీ చేయడం ప్రారంభించారు. ఫలితంగా 2014లో వార్డు మెంబరుగా గెలిచారు. తిరిగి 2019లో సర్పంచి అవకాశాలు వస్తాయని భావించారు. కాని బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో వెనక్కి తగ్గారు. వార్డు మెం బరుగా పోటీ చేసి గెలిచి సమిష్టి సహ కారంతో ఉప సర్పంచిగా ఎంపికయ్యారు. ఇలా ప్ర జాసేవ చేయాలన్న సం కల్పంనేరవే ర్చుకున్నారు. ముందు ముందు సైతం రాజకీయాల్లో కొనసా గుతూ ప్రజలకు సేవచేస్తానని నాగయ్య పేర్కొంటు న్నారు.

**(ఎండీ అజ్మత్ పాష)**

### జాతిరత్నాలు సినిమాతో టాలీవుడ్‌లో జోగిపేటకు ...

(25వ పేజీ తరువాయి)

జాతిరత్నాలుతో సాధ్యమయింది. జాతిరత్నాలు సినిమా అనంతరం మరో రెండు షార్ట్ ఫిలిమ్స్ జోగిపేటలో షూటింగ్ జరిపారు. దీంతో రోజురోజుకీ జోగిపేటలో సినిమాషూటింగ్స్‌కోసం వచ్చి అవసరాన్ని బట్టి లొకేషన్లు వెతుక్కుంటున్నారు. ముఖ్యంగా కరోనా మొదటి వేవ్ అనంతరం రెండోవేవ్‌కు మధ్యలో వచ్చిన గ్యాప్‌సమయంలో జాతిర త్నాలు సినిమా విడుదలకావటం బాగా కలిసివచ్చింది. అప్పటివరకు ఇంట్లో నుంచి బయటకు రావాలంటే, జనసమూహంలోకి వెళ్లాలంటే మాస్కులు పెట్టుకున్నా భయపడే పరిస్థితి ఉండేది.

## వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు




# పర్యాటక క్షేత్రంగా ఏడుపాయల

భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారు తల్లిగా విరాజిల్లుతున్న వనదుర్గా భవాని క్షేత్రం పర్యాటక క్షేత్రంగా ఏర్పాటు చేసేం దుకు ముఖ్యమంత్రి కేసీఆర్ 100 కోట్ల నిధులు కేటాయి స్తున్నట్లు మల్లన్న సాగర్ ప్రాజెక్ట ప్రారంభోత్సవ సభలో పర్యాటకక్షేత్రాల అభివృద్ధికోసం కేటాయించిన 1500 కోట్ల నిధుల నుండి 100 కోట్ల రూపాయలను ఏడుపాయల క్షేత్రాన్ని పర్యాటక క్షేత్రంగా మార్చేందుకు కేటాయిస్తున్నట్లు ప్రకటించడంతో ఏడుపాయల వనదుర్గా క్షేత్రం రూపురేఖలు మారనున్నాయి.

### 300 విడది గదుల ఏర్పాట్లకు ప్రణాళిక

పుణ్యక్షేత్రం దినదినాభివృద్ధి పొందుతూ కోట్లాది రూపాయల ఆదాయం దేవాదాయ ధర్మాదాయ శాఖకు సమకూ రుతున్న అమ్మవారిని దర్శించుకొనేందుకు విచ్చేసే సుదూర ప్రాంతాల భక్తులకు విడది చేసేందుకు విడది గృహాలు లేక చెట్లు గుట్టలను ఆశ్రయిస్తూన్నారు. ఏళ్ళు గడుస్తున్న భక్తులు తమ మొక్కులు చెల్లింపు లలో నిర్మించిన విడది గృ హాలు తప్ప నేటికీ దేవాదా య ధర్మాదాయ శాఖ ఆధ్వ ర్యంలో విడది గృహాలు లేకపోవడంతో ఈ విషయాన్నీ గుర్తించిన మెదక్ ఎమ్మె ల్యే పద్మాదేవేం దర్‌రెడ్డి  రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించిన ముఖ్య మంత్రి పర్యాటక క్షేత్రాఅభివృద్ధికోసం 100 కోట్ల నిధులు కేటాయిం చడంతో ఈ నిధుల నుండి ఆలయ పరిసర ప్రాంతాలలో పక్క దుకాణసముదా యాలు ఏర్పాటుచేసి వాటిపైన విడది గృ హాలు ఏర్పాట్లు చేసే విధంగా ప్రణాళిక రూపొందించిభక్తులు విడది చేసేం దుకు నిర్మాణాలు చేపట్టనున్నారు. దీంతో అమ్మవారి దర్శనం కోసం విచ్చేసే భక్తులకు విడది గృహాల ఇక్క ట్లు తీరున్నాయి. అంతే కాకుండా అమ్మవారి మొక్కల్లో భాగంగా విడది గృహాలు నిర్మాణాలు చేపట్టే భక్తులకు నిధుల భారం పడకుండా 6 లక్షల రూపాయలు చెల్లిస్తే వారి పేరున విడది గృహాలు  దేవాదయ ధర్మా దాయ శాఖ ద్వారా నిర్మాణాలు చేయనున్నట్లు తెలిసిం ది. అంతే కాకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా సైతం భక్తులకు విడది గృహాలు ఏర్పాటు చేసే విధంగా రూపకల్పన చేయనున్నారు. దీంతో సుదూర ప్రాంతాల నుండి విచ్చేసి భక్తులకు విడది గృహాల కొరత లేకుండా పోతుంది.

### మాస్టర్ ప్లాన్ అమలుచేసే గిరిప్రదక్షణ, వెయిటింగ్ హాళ్ళు

వనదుర్గా భవాని క్షేత్రాన్ని దర్శించుకొనేం దుకు విచ్చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు ఎదురవకుండా మెదక్ ఎమ్మెల్యే ఏడుపాయలలో మాస్టర్ ప్లాన్ అమలు చేసి ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు ప్రణా ళికలు రూపొందిస్తున్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన వెంటనే శాసనసభ సభ్యురాలిగా ఎన్నికైన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేం దర్‌రెడ్డి శాస నసభ ఉపసభాపతిగా ము ఖ్యమంత్రి కేసీఆర్ ప్రాధాన్య తనివ్వ డంతో కేటాయించిన పదవికి వన్నెతే వడంతో పాటు మెదక్ జిల్లా అభివృద్ధి కోసం కృషి చేసేస్తూ ఏడుపాయల క్షేత్రా న్ని అభివృద్ధి పరిచి పర్యాటక క్షేత్రంగా ఏర్పాటు చేసేందుకు 2019 సంవత్స రంలో ఆలయ పరిసరప్రాంతాలలో మాస్టర్ ప్లాన్ ఏర్పాలు చేసి ఆలయం చు ట్టూరా గిరిప్రదక్షణ, అమ్మవారి దర్శ నం చేసుకొనేందుకు విచ్చేసే భక్తులకు క్యూ లైన్‌లు, విఐపిలకు, వేద పండితులకు కాటేజీలు, విడది గృహాలు, షాపింగ్ కాం ప్లెక్స్‌లతోపాటు సకల సౌకర్యాలు కల్పిం చేందుకు ప్రణాళికలు రూపొం దించేం దుకు పూనుకొని దేవాదాయ ధర్మా దాయ శాఖవారు ముఖ్య మంత్రి కేసీఆర్ గురువు గారైన వాలీ జగదిశం తోపాటు దేవాదా య ధర్మాదాయ శాఖ ఆర్కిటెక్చర్‌తో స్థలాలు పరిశీలించి మాస్టర్ ప్లాన్ సైతం రూపొందిం చారు. అయితే శాసనసభ ఎన్నికలు సమయం కావ డంతో ఎన్నికల సమయంలో పనులు చేపట్టకూడదనే నిబంధనలు ఉండడంతో మాస్టర్ ప్లాన్ ప్రక్రియ కాస్త పెండింగ్ అయ్యింది. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి వారిని సూచనలు తీసుకునేందుకు వెళ్లగా స్వామి వారు గత కొన్ని రోజులు క్రితం ఏడుపా యలకు చేరుకొని అమ్మవారిని దర్శించు కొని ఆలయ అభివృద్ధి కోసం మాస్లర్ ప్లాన్‌లో ఆలయం చుట్టురా గిరప్రదక్షిణ తోపాటు విఐపీ కాటేజీలు, సుమారు 60 ఎకరాల మేర ఉన్న ప్రభుత్వభూమిలో భక్తులకు విడిది గదుల ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక చెయ్యా లని సూచించారు. అంతే కాకుండా కుంకు మార్చన, ఓడిబియ్యం, బోనాలు తదితర మొక్కలు చెల్లించుకొనేందుకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ కుండా ప్రత్యేక దర్శనం లైన్లను ఏర్పాటు చేసి రేవతి వసతి గృహం నుండి మం జీరా పాయపై బ్రిడ్జిని ఏర్పాటు చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షణ చేసి భక్తులు అమ్మవారిని ముఖద్వారం ద్వారా దర్శనం చేసుకొని తిరిగి చిల్లంపల్లి బాలప్ప వసతి గృహం వద్ద చేరుకొనేటట్లు ప్రణాళిక చేయాలనీ సూచించినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే స్వామి వారి ఆలోయన ప్రకారం ప్రణాళిక రూపుదిద్దుకొంటే నిధుల లేమి ఏర్పాడే ఆస్కారాలు కనిపిస్తున్నాయి. నిధుల కొరత అధిగమించడానికి మెదక్ ఎమ్మెల్యే కృషిచేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పర్యాటక నిధులతో పాటు ప్రత్యేక నిధులు రాబట్టి ఏడుపాయల అభి వృద్ధి ఎల్లలు దాటేలా కృషిచేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు.





# వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

## ప్రజల సమస్యలపై రాజీ లేని అక్షర యజ్ఞం చేస్తున్న పాతికేళ్ల ప్రయాణం.. వార్త

అనునిత్యం సమగ్ర కథనాలను అందిస్తూ విశేషమైన ఆదరాభిమానాలు పొందిన పాఠకుల నేస్తం.. వార్త జర్నలిజానికి సరికొత్త నిర్వచనాన్ని ఇచ్చి పాత్రికే సౌదాన్ని నిర్మించిన సమాహారం వార్త..

నవ సమాజ నిర్మాణంలో తన వంతు పాత్ర పోషిస్తూ, బెదరక ముందడుగు వేస్తూ సాగిపోతున్న సేవా ప్రవాహం వార్త..

ప్రతి గడపకు శుభోదయం పలుకుతూ ప్రతి మనసుకు చేరువైన మన ఆత్మీయ పత్రిక వార్త..

పాత్రికేయ వృత్తికి వనెనన తెచ్చిన గౌరవ కేతనం వార్త..

అప్పటి నుండి ఇప్పటి వరకు మీరు చూస్తున్న అభిమానానికి సెల్యూల్ చేస్తూ.. ఇలాగే మీతో కలకాలం పత్రికే స్నేహం కొనసాగాలని ఆకాంక్షిస్తూ.. భాగస్వామ్యం చేసిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతూ.. సోదర పాత్రికేయులకు, పాఠకులకు, ప్రకటన కర్తలకు, వార్త పత్రిక ఆత్మీయులందరికీ కృతజ్ఞతాభివందనాలు..

మీ వెంకటేష్‌గౌడ్, బ్యూరోఇన్‌చార్జి



## నేటి నుంచి బోరంచ నల్లపోచమ్మ జాతర

**మనూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతూ భక్తులచే నిత్య పూజలందుకుంటున్న బోరంచ నల్లపోచమ్మ ఏడువారాల జాతర మహోత్సవాలు ఈ నెల 27వ తారీఖు నుంచి మొదలుకానున్నాయి. మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న నల్ల పోచమ్మ తల్లి ఆలయం జాతర ఉత్సవాలకు ముస్తాబయింది. ఏప్రిల్ 27న మొదటి గురువారం శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వాహణాధికారి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మే 4, మే 11, మే 18, మే 25, జూల్ 1 తారీఖులలో గురువారం రోజుల్లో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నాఉ. జూన్ 8న ఏడువారాల జాతర మహోత్సవాలు ముగింపును పురస్కరించుకుని ఆలయంలో పంచామృత అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందుల కల్గకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి వివరించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**-కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి**



వరి పంటను పరిశీలిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

**పాపన్నపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా కురిసిన పంటలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే పంటనష్టపరిహారం అందచేయాలని జిల్లా కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా వ్యవసాయ అధికారులతో కలిసి మండలంలోని ఎల్లాపూర్‌లో దెబ్బదిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పంట నష్టపోయిన వివరాలను మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కమీషనర్ దృష్టికి తీసుకుపోతామన్నారు. రైతులకు న్యాయం చేయాలని ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.



ఈదురుగాలులకు దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

**ఆదుకుంటామని రైతులకు ఎమ్మెల్యే భరోసా**

**జహీరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వానతో దెబ్బతిన్న వరి పంటలను మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బుధవారం అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి పరిశీలించారు. మండల పరిధిలోని లక్ష్మినగర్‌లో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే పొలాలకు చేరుకుని ప్రత్యక్షంగా పరిశీలించారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఏమేరకు పంటలకు నష్టం వాటిల్లిందో అధికారుల ద్వార తెలుసుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దృష్టికి తీసుకుపోతామన్నారు. తక్షణ సహాయం కింద సిఎం కేసిఆర్ రైతులకు పంట నష్టపరిహారం అందచేస్తారన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా రైతు బంధు కమిటి అధ్యక్షులు సోములు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగన్, పాపన్నపేట మార్కెట్ కమిటి చైర్మన్ వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ అనురాధ ఏడుకొండలు, ఏడుపాయల పాలక మండలి చైర్మన్ బాలాగౌడ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, మనోహర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బండి శ్రీకాంత్‌కు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రావురూకుల గ్రామానికి చెందిన బండి శ్రీకాంత్ ఉస్మానియా యూనివర్శిటీలో జంతు శాస్త్రంలో పరిశోధన పూర్తి చేసినందుకు బుధవారం డాక్టరేట్ ప్రకటించారు. స్టడీస్ అన్ హైడ్రోబయాలజీ అండ్ ఫిష్ ఫనా ఇన్ సిద్దిపేట జిల్లా అనే అంశంపై పరిశోధన చేశారు. చేపల పెరుగుదలపై ఫిజికో కెమికో పారామీటర్స్ ప్రభావం, జూ ప్లాంక్టన్ ప్రభావం ఎలా ఉంటుంది అనే అంశాలపై క్షుణంగా పరిశోధన చేశారు. ఉస్మానియా యూనివర్శిటీ జంతు శాస్త్ర విభాగధిపతి ప్రొ॥ మాధవి అధ్వర్యంలో పిహెచ్‌డి పూర్తి చేశారు. తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**-ఎకరానికి రూ.10వేల పరిహారం వచ్చేలా కృషి చేస్తా**

**-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త):** అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండలంలోని దిలాల్‌పూర్, కొల్గూర్, అహ్మదీపూర్, శేర్‌పల్లి, సింగాటం గ్రామాలతో పాటు కొండపాక మండలంలోని దుద్దెడ, బందారం, మర్పడ్గ, ఖమ్మంపల్లి, బందారందర్గా గ్రామాల్లో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం కురిసిన వడగండ్ల వర్షాలకు దాదాపు 10వేల ఎకరాలలో వరిపంట నష్టం జరిగిందన్నారు. దుద్దెడ క్లస్టర్‌లోనే 4400 ఎకరాలలో వరి పంట నష్టం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి రైతు పెట్టుబడి సహాయం కింద రైతుబంధు ఇచ్చి రైతుల పంట పొలాలకు సాగునీరు ఇచ్చి రైతులు పంటలను కల్లాలకు తెచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా అకాల వర్షాలు పడడం బాధాకరమన్నారు. పంటలను నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎకరానికి రూ.10వేల పరిహారం అందేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. పంట నష్టం అంచనా వేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, దిలాల్‌పూర్ సర్పంచ్ దయాకర్‌రెడ్డి, మాజీ పిఎసి ఎస్ చైర్మన్ వెంకటనర్సింహ్మారెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి బాలునాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దిలాల్‌పూర్‌లో వరి పంటను పరిశీలిస్తున్న ప్రతాప్‌రెడ్డి

# కడగళ్లు మిగిల్చిన వడగళ్లు

## నిండా మునిగిన అన్నదాతలు... ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

**హుస్నాబాద్, ఏప్రిల్26, ప్రభాతవార్త**

సరైన సమయంలో రైతాంగం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అవసరమైనట్లుగా కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం నెలకొల్పకపోవడం వల్లనే ధాన్యం తడిసి ముద్దగా మారే పరిస్థితి తలెత్తిందని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు అల్గరెడ్డి ప్రవీణ్‌రెడ్డి తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం నాడు హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యం, మామిడి, సన్‌ఫ్లవర్, మొక్కజొన్న పంటలను పరిశీలించి తాము అన్నదాతల పక్షాన నిలుస్తూ అండగా నిలుస్తామని రైతాంగం తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో సత్వరమే కొనుగోలు చేయానల డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతోనే ఈ నష్టం వాటిల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, మ్యాదరబోయిన శ్రీనివాస్, అక్కన్నపేట సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు వెంకటస్వామి, ముకుంద రెడ్డి, బండి కుమార్, భిక్యానాయక్, మహేందర్‌రెడ్డి, బురుగు కిష్టస్వామి, యాదవరెడ్డి, కుమార్, విద్యాసాగర్, పాంద్రాల దామోదర్, ప్రశాంత్, సంపత్, లింగమూర్తి, గణేష్, నగేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### వడగళ్ళవానతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల ఆర్థిక సహాయం అందించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, సిద్దిపేట పట్ట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు డిమాండ్ చేశారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లిలో బుధవారం వారు పర్యటించి వడగళ్ళవానతో నష్టపోయిన వరి పంటను పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని గొప్పలు చెప్పడం తప్ప చేతల్లో చేసిందేమిలేదన్నారు. పంటలు నష్టపోయిన రైతులను తక్షణమే అదుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రైతులు సాయిరెడ్డి, సత్యనారాయణ, బిక్షపతి, దుర్గయ్య, మస్కు శ్రీనివాస్‌రెడ్డి, చిన్నపల్లి వెంకటేష్, బాలరాజు, అంజయ్య తదితరులు ఉన్నారు.

### పంటలు నష్టపోయిన రైతులను అదుకోవాలని డీసీసీ ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్యచంద్రవర్మ

జిల్లాలో వడగళ్ళ వానతో పంటలు నష్టపోయిన రైతులను వెంటనే అదుకోవాలని డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం అయన విలేకరులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుకు మద్దతు ధర చెల్లించాలన్నారు. వడగళ్ళవానతో వేలాది ఎకరాలలో వరి, మామిడి, కూరగాయల తోటలు నష్టపోయి రైతులు పుట్టేడు దు:ఖంలో ఉన్నారని తెలిపారు. రైతులను అదుకోవడంలో ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన సహించేదిలేదన్నారు.

### విరిగిన విద్యుత్ స్థంభాలు.. కూలిన ఇళ్లు

**-గాలివాన భీభత్సం.. వేల ఎకరాల్లో పంట నష్టం**

**పాపన్నపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతుల బతుకులు కుదేలయ్యాయి. ఆరుగాలం కష్టించి పండిస్తున్న పంటలు నీటి పాలు కావడంతో రైతులు బతుకులు బారమయ్యాయి. మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు అదే పనిగా ముంచుకొస్తున్న గాలివానతో రైతులు పండిస్తున్న పంటలు నీటిపాలయ్యాయి. గ్రామాల్లోని చెట్లు, విద్యుత్ స్థంభాలు నేలకొరిగాయి. ఈదురుగాలులు, వడగళ్లు, భారీ వర్షాలతో ఇండ్లపై కప్పుకున్న రేకులు పతంగుల్లా ఎరిగిపోయాయి. ఇండ్లు నేలకూలడంతో కుటుంబీకులు బిక్కుబక్కు మంటూ రాత్రి గడపాల్సి వచ్చింది. బుధవారం సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా లేక ప్రజలు పాట్లు పాడాల్సి వచ్చింది. మండలంలోని 29 గ్రామాల్లో 3891 ఎకరాల్లో వరి పంటలకు నష్టం వాటిల్లినట్లు, 2617 మంది రైతుల పరిస్థితి అదోగతి పాలయినట్లు తెలుస్తోంది. మండలంలోని మల్లంపేట, డైలాపూర్ తదితర గ్రామాల్లోని ఇండ్లపై కప్పుకున్న రేకులు పతండుల్లా (గాలిపటాల్లా) ఎగిరెగిరి పోయాయి. మన్నూర్, ఏడుపాయల కమాన్ వద్ద రోడ్డుపై చెట్లు విరిగి పండటంతో మెదక్-బొడ్మట్‌పల్లి రోడ్డుపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మెదక్ డిఎస్‌పి సైదులు తన సిబ్బందితో రోడ్డలకు అడ్డంగా పడ్డ చెట్లను విద్యుత్ స్థంభాలను తొలగించి ప్రయాణీకుల పాట్లను తొలగించారు. విద్యుత్ అధికారులు స్థానికంగా లేకపోవడంతో రాత్రంతా విద్యుత్ సరఫరా లేక ప్రజలు నానాయాతన పడాల్సి వచ్చింది.



ఆరబోసిన వరి ధాన్యం తడిసిపోయిన దృశ్యం



వడగళ్ల వాన పడడంతో పూర్తిగా నేలకొరిగిన వరిపంట



మార్కెట్‌యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే

### రామాయంపేటలో భారీ వడగళ్ల వాన

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త ః** ఆరుగాలం కష్టించి పంట చేతికందే వేళ....ప్రకృతి పగబట్టింది...వడగళ్లు కురిసి రైతన్న కండ్లలో కడగళ్లు మిగిల్చింది.... చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో నిండా మునిగిన అన్నదాతలు ఆవేదనతో తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మంగళవారం నాడు రామాయంపేట మండల వ్యాప్తంగా కురిసిన భారి వడగళ్ల వాన రైతాంగానికి తీరని కష్టాన్ని మిగిల్చింది. ఏకంగా 42 మిల్లీలీడర్ల వర్షపాతం నమోదు కావడంతో మొత్తం 1339 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేసారు. ఆరుగాలం శ్రమించిన రైతులకు వరి పంట చేతికి వచ్చే సమయంలో వరుణ దేవుడు ఆగ్రహించి పంటనంతా నీటిపాలు చేశాడని రైతులు గుండెలు అవిసేలా లబోదిబో మంటున్నారు. అకాల వర్షాలకు పంట కళ్లముందే వర్షార్పణం అవడం చూస్తూ కలత చెందుతున్నారు. ఈ వారంలోపు సుమారు చాలా వరకు వరి కోతలు మొదలయ్యే సమయానికి ఇలా అకాల వర్షాలు కురిసి పంటలు నష్టపోయామని, ప్రభత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. అంతే కాకుండా గత కొన్ని రోజులుగా పంటలు కోసిన రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరబోసుకుంటున్నారు. నిన్న కురిసన వర్షానికి అవికాస్తా తడిసి ముద్దయిపోయాయి. సరైన సమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించి ఉంటే తమ ధాన్యం ఇలా తడిసి నష్టపోయేవాళ్లం కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇలా అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు ప్రభుత్వమే పెద్దమూపు చూసి ఆదుకోవాలని అంటున్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు కేంద్రాలలో కొనాలని వారు వేడుకుంటున్నారు.



నష్టపోయిన వరి పంటను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రైతులు అధైర్యపడొద్దు సిఎం కెసిఆర్ అండగా ఉంటారు

**పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం : మంత్రి హరీష్‌రావు**

**దుబ్బాక/తొగుట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

రైతులు అధైర్యపడొద్దని..సిఎం కెసిఆర్ అండగా ఉంటారని..పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు పరిహారం అందించి తీరుతామని రాష్ట్ర ఆర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి, తిమ్మాపూర్, పోతారం, గోసాన్‌పల్లి, దుంపలపల్లి, తొగుట మండల పరిధిలోని వర్ధరాజ్‌పల్లి, గోవర్ధనగిరి, గుడికందుల గ్రామాల్లో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, రవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి వడగళ్ళవానతో నష్టపోయిన వరి పంట, కూరగాయ, మామిడి తోటలను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అకస్మికంగా కురిసిన వడగళ్ళ వానతో నోటి కాడికి వచ్చిన ముద్ద నెల పాలైనట్లు చేతి కాడికి అందిన పంటలను రైతులు కోల్పోవడం భాదగా ఉందన్నారు. గతంలో ఎన్నాడు లేని విధంగా వడగళ్ళ వానతో జిల్లాలో పంటలకు తీరని నష్టం జరిగిందన్నారు. రైతులను అదుకోవడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల అందివ్వడం జరుగుతుందన్నారు. అయన వెంట అయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పుష్పలత కిషన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జ్యోతి కృష్ణ, కైలాసం, రాజిరెడ్డి, మంజుల, జనార్ధన్‌రెడ్డి, లక్ష్మి, సుగుణ బాలకృష్ణగౌడ్, శ్రీనివాస్, తొగుటలో రాంరెడ్డి, హరికృష్ణరెడ్డి, కొమురయ్య, కనకయ్య, ఎల్లం, కలిమొద్దీన్, అరుణ్‌కుమార్, రాజిరెడ్డి, రమేష్, మల్లారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పులిరాజు, బైరాగౌడ్, పరమేశ్వర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, బాలరాజు, పరమేశ్వర్‌రెడ్డి, స్వామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాఘవులు, రాంబాబు తదితరులు ఉన్నారు.



పెద్దగుండవెల్లిలో వడగళ్ళవానతో నష్టపోయిన వరి పంటలను పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

## డిడిఎస్‌లో ఘనంగా విత్తనాల దినోత్సవం

**-50 రకాల విత్తనాలను ప్రదర్శించిన మహిళా రైతులు**

**జహీరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని పస్తాపూర్ దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డిడిఎస్)లో బుధవారం విత్తనాల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా మండలాల్లోని 26 గ్రామాలకు చెందిన డిడిఎస్ మహిళా రైతులు పొల్లోని తాము దాచుకున్న 50 రకాల విత్తనాలను (చిరుధాన్యాలు, పుప్పు దినుసులు, నూనె గింజెలు లాంటివి) ప్రదర్శించారు. ఈ సందర్భంగా డిడిఎస్ బోర్డు డైరెక్టర్ రుక్మిణరావు మాట్లాడుతూ2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా గుర్తించడం ఆనందంగా ఉందన్నారు. గత 40 సంవత్సరాలుగా పాత పంటలను కాపాడుకుంటూ వచ్చామని, దేశం ప్రజలు పాత పంటలపైనే చర్చించుకోవడంతో పాటు ఆహారంగా వినియోగించుకునేందుకు ఆరాట పడుతున్నారన్నారు. విత్తనాల సంరక్షణ కొరకు మహిళలు అదిక శ్రమ పడుతున్నారని, హైబ్రిడ్ విత్తనాలను ప్రభుత్వం ప్రోత్సాహించవద్దన్నారు. వర్షాధార వ్యవసాయానికి విత్తనాలలో జన్యూ రకాలను సంరక్షించడం అవసరమమన్నారు. జీవవైవిద్యంతో రైతులకు పాత పంటలపై భరోసా కల్గుతుందన్నారు. విత్తనాలను మార్కెట్ పద్దతిలో అమ్ముకోవడం కంటే కమ్యూనిటీ సీడ్ బ్యాంకులను ఏర్పాటు చేసి సాంప్రదాయ పద్దతులు (అడ్డెడుకు రెండు అడ్లు ఇచ్చే విధానం) పాటించాలని సూచించారు. మండలాల్లోని గ్రామాల్లో ప్రభుత్వం సీడ్ బ్యాంకులను ఏర్పాటు చేయాలని హితువు పలికారు. విత్తన ప్రదర్శనలో ఎక్కువ రకాల విత్తనాలను ప్రదర్శించిన న్యాల్‌కల్ మండలం గుంజోటి గ్రామానికి చెందిన మహిళా రైతులకు, ఖరీఫ్ విత్తనాలను అధికంగా ప్రదర్శించిన ఝరాసంగం మండలం బిడకన్నె గ్రామ మహిళా రైతులకు ఈ సందర్భంగా సన్మానించి ప్రోత్సహం అందించారు.





50 రకాల విత్తనాలను ప్రదర్శిస్తున్న మహిళా రైతులు

## మెదక్, నర్సాపూర్‌లో లేని బైపాస్.. రామాయంపేటలో ఎందుకు...?

**మెదక్-ఎల్కతుర్తి జాతీయ రహదారి విస్తరణపై స్థానికుల ఆవేదన**

**రామాయంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త ః**

మెదక్-ఎల్కతుర్తి జాతీయ రహదారి విస్తరణలో బాగంగా రామాయంపేటలో బైపాస్‌కు సంబంధించి ఇక్కడి ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ బైపాస్ కారణంగా వేల ఎకరాల సాగుభూమి రోడ్డులో పోతుందని, తద్వారా తమ పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారవుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బైపాస్ కాకుండ ఊర్లోనుండి రహదారి వెళ్తే బాగుంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మెదక్, నర్సాపూర్‌లో లేని బైపాస్ ఒక్క రామాయంపేటలోనే ఎందుకు అమలు చేస్తున్నారో...? ఎవరి ప్రయోజనాలు ఆశించి బైపాస్‌ను ఓకే చేస్తున్నారో... అంతుబట్టడం లేదంటూ పలువురు మొరపెట్టుకుంటున్నారు. తమకు బైపాస్ వద్దంటూ ఇప్పటికే బాధితులు రాస్తారోకో ఇతర ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. బైపాస్ గురించిన కొన్ని వాస్తవాలను కొంతమంది వ్యక్తులు కరపత్రాలు ముద్రించి పంపిణీ చేస్తున్నారు. సిద్దిపేట రోడ్డులోని సంతోష్ టాకీస్ సమీపంలో ఉన్న ఒక యజమాని రహదారుల డిపార్ట్‌మెంట్‌లో ఇంజనీరుగా ఉండి తన పలుకుబడితో అతని భవనాలు పోకుండా ఉండడం కోసం బైపాస్ వేయించాడంటూ ప్రచారం జరుగుతుంది. అలాగే ఇంకొక ప్రముఖ రాజకీయ నాయకుని హస్తం కూడా ఉందంటూ ప్రచారం చేస్తున్నారు. అయితే పాత రోడ్డు ఊరుమీదుగా కాకుండా బయటనుంచి వెళ్ళినప్పుడు, (కొత్తరోడ్డు వేసినప్పుడు, భూములు కోల్పోయినవారికి ఇచ్చే పరిహరం వల్ల) ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుందని, ఈవిషయం ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు తెలియదా అంటూ బైపాస్ బాధితులు ప్రశ్నిస్తున్నారు. బైపాస్‌తో రామా యంపేట పట్టణం సర్వనాశనం అవుతుందని తెలిసినా పట్టించుకోకపోవడం శోచనీయమని తెలిపారు. ఇప్పటికైనా ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేం దర్‌రెడ్డి, స్థానిక మున్సిపల్ కార్యవర్గం స్పందించి బైపాస్ కాకుండా ఊర్లోనుండి రహదారి వెళ్లే విధంగా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని, లేని పక్షంలో తమ భూములను కోల్పోవడంతో పాటు, తమకు ఆత్మహత్యలే శరణ్యమని బైపాస్ బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



డబుల్ బెడ్‌రూం పనులను పరిశీలిస్తున్న చింత ప్రభాకర్

## డబుల్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన చింత ప్రభాకర్

**-29న నూతన గృహ ప్రవేశాలు**

**సదాశివపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** పేదలు ఎప్పుడెప్పుడా అని డబుల్ ఇండ్ల కోసం ఎదురుచూపుల సొంతింటి కల నెరవేరే రోజు ఖరారయింది. ఈ నెల 29వ తారీఖున రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నూతన గృహ ప్రవేశాలలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ తెలిపారు. డబుల్ ఇండ్ల నిర్మాణం పనులను బుధవారం చింత ప్రభాకర్ పరిశీలించి గృహ ప్రవేశాలకు కావాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్, నాయకులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మనోహర చక్రవర్తి, మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి, పట్టణ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, మల్లన్న, ప్రధాన కార్యదర్శి వీరేశం, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, ఇంద్రమోహన్‌గౌడ్, సమ్మి, కోడూర్ అంజయ్య, మాజీ మండల అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, యువత అధ్యక్షులు చిట్ల ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### జోరు వానలతో అతలాకుతలమైన మండలం

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని ఆయా గ్రామాలు అతలాకుతలమయ్యాయి. ఆయా గ్రామల్లో రైతులు సాగు చేస్తున్న పంటలు నీటిపాలయ్యాయి. మా మిడి చెట్లకు కాసిన కాసిన్ని కాయలు సైతం నేలపాలయ్యాయి. అకాలంగా కురిసిన భారీ వర్షానికి రైతన్నలు అదోగతిపాలయ్యారు. బుధవారం వ్యవసాయ అధికారులు ఆయా గ్రామాల్లో క్షేత్ర పర్యటన చేసిన నీటము నిగిన పంటలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందచేస్తామని వివరించారు. దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు వినతి చేస్తున్నారు.

## వర్షానికి తడిసిన ధాన్యం.. ప్రభుత్వం ఆదుకోవాలి

**రాయపోల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని బిజెపి మండల అధ్యక్షుడు మాదాసు వెంకట్‌గౌడ్ డిమాండ్ చేసారు. రాయపోల్ మండలంలో మంగళవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో చేతికొచ్చిన వరి, మొక్కజొన్న పంటలు నేలపాలు అయ్యాయి. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం పండించిన పంటలు ప్రకృతి వైపరీత్యం వల్ల దెబ్బతిన్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయాధికారులతో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి**



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఆరెపల్లిలో బిజెపి నేతల ఆధ్వర్యంలో ఆయన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతుల పొలాల వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆరెపల్లిలో వరి, మొక్కజొన్న పంటలు నేలరాలి మట్టిపాలయ్యాయని తద్వారా రైతులు ఎకరాకు రూ.15 వేల నుండి రూ. 20 వేల వరకు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతీ రైతుకు ప్రభుత్వం పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి నెలగడుస్తున్నా ఏ ఒక్కరికి పరిహారం చెల్లించలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, జిల్లా కోశాధికారి, కౌన్సిలర్ల దొడ్డి శ్రీనివాస్, మ్యాదర బోయిన వేణుమాధవ్, నాయకులు సమ్మయ్య, రవి, రాంప్రసాద్, ఆకోజు అరుణ్, నాగార్జున్, బొప్పిశెట్టి భీమేశ్వర్, పోలోజు రాజేందర్, శ్రీనివాస్, ఆకాడపు శ్రీనివాస్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వడగళ్లవానతో నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే



కొండాపూర్‌లో వరి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**మిరుదొడ్డి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** పాత పంట రుణాలను మాఫీ చేసి అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. వడగండ్ల వానతో నష్టపోయిన వరి పంటను ఆయన బుధవారం మండలకేంద్రంతో పాటు కొండాపూర్, అందె, మల్లుపల్లి,గ్రామాల్లో అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేల పరిహారం అందించాలన్నారు. ఆయన వెంట దేవరాజు, మల్లేశం, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,నరసింహరెడ్డి ఉన్నారు. అనంతరం మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన పాలకుల రాహుల్ కుటుంబసభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అందె గ్రామంలో కూలిన విద్యుత్ స్తంభాలను వెంటనే సరి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి

**బిజెపి నేత ధరం గురువారెడ్డి**



మాట్లాడుతున్న ధరం గురువారెడ్డి

**గజ్వేల్, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త):** అకాల వర్షాలు, వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి నేత ధరం గురువారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం అందించాలన్నారు. రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన అమలు చేస్తే రైతులకు భరోసా ఉండేదని, ఫసల్ బీమా యోజనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశాలను కొద్దిరోజులు పక్కనబెట్టి రైతు గోసను పట్టించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఐలయ్య, సీనియర్ నాయకులు ఎల్లు రాంరెడ్డి, కుడికాల రాములు, వెంకట్రాంరెడ్డి, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి



వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

**వర్గల్, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పలు గ్రామాల్లో పొలాలను బుధవారం మండల వ్యవసాయాధికారి శేషశయన పరిశీలించారు. మండల పరిధిలో మంగళవారం 15.8 ఎంఎం వర్షపాతం నమోదైందన్నారు. వేలూరు, మీనాజిపేట, అంబర్‌పేట, వర్గల్ తదితర గ్రామాల్లో పంటలను పరిశీలించినట్లు తెలిపారు. మండల పరిధిలో ఎటువంటి పంట నష్టంవాటిల్లలేదని చెప్పారు. వరి పంట పొలాలు పోసుకున్న దశ నుండి గింజ గట్టిపడే దశలో ఉన్నాయని, అకాల వర్షానికి కాండం కుళ్లిపోవడం, గింజ నల్లబడే అవకాశం ఉందని, రైతులు జాగ్రత్త వహించాలని సూచించారు.

## బిజెపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా నాగరాజు

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** బిజెపి జిల్లా ఐటీ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా మచ్చర్ల నాగరాజు నియామకం అయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ ఎ.వెంకటరమణ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతం ఆదర్శాలకు పునరంకితమై నీతి నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సోషల్ మీడియా సాక్షిగా ఎండగడతానని స్పష్టంచేశారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, ఐటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# దొంగిలించబడిన ఫోన్ల రికవరీకి పోలీస్‌శాఖ కృషి

### జిల్లా ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని



సెల్‌ఫోన్‌లను పోగొట్టుకున్నవారికి రికవరీలో బాగంగా అందజేస్తున్న జిల్లా ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని

**రామాయంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** కేంద్ర టెలికం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) వెబ్‌సైట్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌లను త్వరగా రికవరీ చేసి బాదితులకు అందజేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని తెలిపారు. బుధవారం రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పీ, తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డితో కలిసి ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఎస్పీ పోలీస్‌స్టేషన్ సాధారణ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్‌స్టేషన్ ఉన్న రికార్డులను పరిశీలించి, విధుల్లో బాగంగా నిర్వహించాల్సిన బాధ్యతలను పోలీసులకు ఆమె తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇటీవల రామాయంపేటలో సెల్‌ఫోన్‌లను పోగొట్టున్న వారికి సీఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేసి ఆరు ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. సీఈఐఆర్ ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందని, ఈ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/ స్టోలెన్ మొబైల్ చేయడం ద్వారా ఆ మొబైల్ పనిచేయదని, ఎలాంటి సిమ్ వేసిన వెంటనే అలర్ట్ రావడం జరుగుతుందని అన్నారు. తద్వారా పోయిన మొబైల్ గుర్తించడం సులభతరమౌతుందన్నారు. అందుకొరకు ఎవరైతే మొబైల్ పోగొట్టుకున్నారో వారు మొదటగా అదే నెంబర్‌తో కొత్త సిమ్ తీసుకొని, మీసేవలో మొబైల్ లాస్ట్ అప్లికేషన్ చేసుకోవాలని అనంతరం డబ్ల్యూ డబ్ల్యూ.సీఈఐఆర్.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి అందులో రెక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/ స్టోలెన్ మొబైల్ లింక్ క్లిక్‌చేసి, పోయిన చరవాణిలోని నంబర్ (ఓటిపి కోసం) ఐఎం ఇఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు, మీసేవా అప్లికేషన్ నెంబర్, సర్టిఫికేట్ అప్లోడ్ చేయాలని ఆమె వివరించారు. అనంతరం మొబైల్ ఏరోజు, ఎక్కడ పోయిందో రాష్ట్రం, జిల్లా, పోలీస్‌స్టేషన్ వివరాలు, చివరగా వినియోగదారుడి పేరు,చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడి నమోదు చేయాలని తెలిపారు. తద్వారా మొబైల్ బ్లాక్ అవుతుం దని, ఇదంతా పూర్తయిన తర్వాత తమపరిధిలోని పోలీస్‌స్టేషన్‌లో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు సమాచారం అందించాలని కోరారు. చరవాణి దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్‌సైట్‌లోకి వెళ్లి అన్‌బ్లాక్/ఫౌండ్ మొబైల్ అనే లింగ్‌పై క్లిక్ చేసి, ఐడీ నమోదు చేయగానే ఫోన్ అనబ్లాక్ అవుతుందన్నారు. ఈ పద్ధతిలో బాధితులకు న్యాయంచేసే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. వారంరోజులవ్యవధిలోనే సుమారు 10-12 ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు పోలీస్ శాఖ అండగా నిలుస్తుందని, జిల్లా ప్రజలు సీఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని కోరారు.



గజగట్లపల్లిలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న టీపీసీసీ కార్యదర్శి బాలక్రిష్ణ

## నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని టీపీసీసీ కార్యదర్శి మ్యాడం బాలక్రిష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధి జంగరాయి, మడూర్, గవ్వలపల్లి, టీమాందాపూర్, గజగట్లపల్లి గ్రామాలలో ఎంపీపీ బాగ్యలక్ష్మీరెడ్డితో కలిసి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం జిల్లాలో మాదిరిగా సిఎం కేసీఆర్ మెదక్ జిల్లాలో నష్టపోయిన రైతుల కోసం సర్వే చేయాలని డిమాండ్‌చేశారు. 70 శాతం మంది కౌలు రైతులు ఉన్నారని, విరికి నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలన్నారు. మెదక్ జిల్లాలోని రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి కేసీఆర్ వివక్ష చూపుతున్నారన్నారు. రైతుల సమస్యల కోసం చోరవ చూపకపోతే రైతు ఆత్మహత్యలు పెరిగిపోయే ప్రమాదం ఉందన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించకపోతే కాంగ్రెస్ పార్టీ తరుపున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యం గౌడ్, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు శివకుమార్, నాయకులు గోపాల్‌రెడ్డి,మల్లేశం, రామచంద్రం, నర్సింలు, అంజయ్య, సిద్దాగౌడ్, సల్మాన్, నవీన్ తదితరులున్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన బిజెపి నేతలు

**చిన్నకోడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** చిన్నకోడూరు బిజెపి మండలశాఖ అధ్వర్యంలో బుధవారం అకాల వర్షంతో నష్టపోయిన వరి పంటలను, మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పిట్ల పర్శరాములు మాట్లాడుతూ అకాల వర్షంతో పంటలు నష్టపోయి రైతులు తీవ్ర నష్టానికి గురియ్యారని అవేదన వ్యక్తం చేశారు. పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం వెంటనే అదుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలన్నారు. తెలంగాణలో మోడీ ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయాలన్నారు. అయన వెంట పార్టీ నాయకులు రాజిరెడ్డి, శివరాంగౌడ్, నాగరాజు, రవీందర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఇప్పించండి

**రాయపోల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** ఉన్న నివాసం పూరి గుడిసే కూలిపోయింది. రేకులతో ఇంటిని నిర్మించుకునేందుకు పర్మిషన్ ఇప్పించాలని రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన స్వామి ఎంపిఓ లక్ష్మి నారాయణకు బుధవారం వినతి పత్రం అందజేసారు. తాను ఇంటి నిర్మాణం చేపట్టానని సగం పూర్తయిన తరువాత గ్రామ పంచాయతీ కార్యదర్శి విఆర్‌పేను పంపించి పనులను ఆపివేయించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. తాను కేవలం రేకుల ఇంటి నిర్మాణం చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరాడు. పరిశీలించి త్వరలో పర్మిషన్ ఇప్పించడం జరుగుతుందని ఎంపిఓ తెలిపారు.

### రాయిలాపూర్‌లో ఘనంగా

## పెద్దమ్మ-పెద్దిరాజుల కళ్యాణం

**రామాయంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**
రామాయంపేట మండల రాయిలాపూర్‌లో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం బుధవారం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన ముదిరాజ్‌లు ప్రతి ఏడు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ ఏడు 14 వార్షికోత్సవం జరిగింది. కాగా బుధవారం వేద పండితుల మంత్రోత్సవాల మధ్య అమ్మవారి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. అనంతరం మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ అధ్యక్షుడు పోచమైన భూకర్ణ, కోశాధికారి రొడ్డ శ్రీశైలం, మాజీ అధ్యక్షుడు సార్గ సత్యనారాయణ, ఎంపీటీసీ భాగ్యమ్మ బిక్షపతి, నాయకులు రెడ్డి శంకర్, చంద్రం, లక్ష్మన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ములుగు పోలీస్ స్టేషన్‌లో బాధితునికి ఫోన్ అప్పగిస్తున్న ఎస్ఐ రంగ కృష్ణ

## సిఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్‌ఫోన్ స్వాధీనం

**ములుగు, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త):** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా కనుక్కొని ఎక్కడ ఉన్నా స్వాధీనం చేసుకోవచ్చని ములుగు ఎస్ఐ రంగకృష్ణ తెలిపారు. ములుగు గ్రామానికి చెందిన కొండు నర్సింలు తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకోగా ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ములుగు పోలీసులు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సిఈఐఆర్.జిఓవి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి ఫోన్‌ను బ్లాక్ చేశారు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి అందులో సిమ్ కార్డు వేసుకోవడంతో ఈ వెబ్‌సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రావడంతో అతని వద్ద నుండి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. దొరికిన ఫోన్‌ను తిరిగి నర్సింలుకు బుధవారం అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా, గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకుపోయినా వారు వెంటనే సిఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా ఫోన్‌ను బ్లాక్ చేయడం ద్వారా తిరిగి పోగొట్టుకున్న ఫోన్‌ను పొందవచ్చని తెలిపారు. ఈ పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి : మల్లారెడ్డి



శాలీపేటలో వరిపైరును పరిశీలిస్తున్న భాజాపా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** అకాల వర్షం కారణంగా నష్టపోయిన అన్నదాతను ప్రభుత్వం ఆదుకోవాలని భాజాపా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధి శాలీపేట గ్రామంలో వర్షాలకు నష్టపోయిన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అమలవుతున్న ఫసల్ బీమాను అమలు చేస్తే ఇలాంటి విపత్తులు వచ్చినప్పుడు రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి కేసీఆర్ పంట నష్టపోయిన అన్నదాతను ఆదుకోవాలన్నారు. లేనిఎడల బిజెపి కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. నేడు జిల్లా కలెక్టర్‌కు పంట నష్టపోయిన రైతుల తరుపున వనితి పత్రం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, మూర్తి శంకర్, మూర్తి అశోక్, రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఏఈవో శ్రీనివాస్ సూచించారు. బుధవారం మడూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగొలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ లింగంగౌడ్, సిద్దిరాంలు,పాలకవర్గ సభ్యులు లక్ష్మణ్,నాయకులు బండారు స్వామి, శంకర్‌గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మడూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఈవో శ్రీనివాస్

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కోహేడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో సముద్రాల, వెంకటేశ్వరపల్లి, సీసీపల్లి, గొట్లమిట్ల, నారాయణపూర్, వింజపల్లి, ధర్మసాగర్‌పల్లి, పరివేద, శ్రీరాములపల్లి, నకిరేకొమ్ముల, విజయనగర్ కాలనీ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, వైస్ ఎంపిపి తడకల రాజిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎవరూ అధైర్యపడొద్దని,ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు మాధవి రాజయ్య, భాగ్యలక్ష్మీఆంజనేయులు, మల్లేశం, తిరుపతిరెడ్డి, మంజులశ్రీనివాస్, సుజాత మల్లేశం, చంద్రయ్య, కనకయ్య, సుజాత బాపురెడ్డి, సీఈఓ మల్లికార్జున్, మణెమ్మ, ఆవుల మహేందర్, రాజిరెడ్డి, భీంరెడ్డి, లక్ష్మణ్, ఏఈవో రేఖ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో సర ్పంచ్ గాజుల రమేష్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి వేణుగోపాల్, ఎపిఎం తిరుపతి, సీసీ రమేష్, వార్డు సభ్యులు తిరుపతి, రవీందర్, స్రవంతి, నరేష్, మంజుల, వెంకటలక్ష్మీ, సీఎలు మౌనిక, రేణుక, మహిళా సంఘం అధ్యక్షురాలు పంగ అనూష, హమాలీ నాయకులు రాజయ్య పాల్గొన్నారు.

**అక్కన్నపేట మండలంలో...**

**అక్కన్నపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**
ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి, నందారం, రామవరం, కేశనాయక్ తండాతో పాటు పలు గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్‌తో కలసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ్‌కుమార్, ఏపిఎం శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు, సర్పంచ్‌లు లింగాల ఎల్లయ్య, స్వప్ననరేష్, ఎంపిటిసి లింగాల శ్రీనివాస్, ఆర్ఐ రాజు, మాజీ జడ్పిటిసి భీల్‌నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయన్న పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పేర్యాల దేవేందర్ తదితరులు



కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్‌కమిటీ చైర్పర్సన్ రజనితిరుపతిరెడ్డి

## క్రీడల అభివృద్ధికి పాటుపాడిన వ్యక్తి సర్ధార్

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** క్రీడల అభివృద్ధికి పాటుపాడిన గొప్ప వ్యక్తి సర్ధార్ శంషోద్దీన్ అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న వజ్రోత ్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాలొ ్గన్న ఆమె క్రీడాకారుడు సర్ధార్ శంషోద్దీన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి వజ్రోత్సవ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వజ్రోత్సవాల కన్వీనర్ కొండా లక్ష్మన్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు బండారు మనీల, బూట్ల రాజమల్లయ్య, వెన్న రాజు, పందిల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు పాఠశాలలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం...**

మన బడి వజ్రోత్సవాల్లో భాగంగా నేడు(గురువారం) పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు వైద్య శిబిరం ప్రారంభమౌతుందని తెలిపారు.

## మురుగు కాలువ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

**హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** పట్టణంలోని ఒకటవ వార్డు కస్తూరిబా కాలనీలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న రూ. ఆరు లక్షల వ్యయంతో మురుగు కాలువ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పనులు చేపట్టి త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ కొంకటి నళినిరవి, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, కమిషనర్ సుంకె రాజమల్లయ్య, ఏఈ సాయిప్రణీత్, ఏఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతోనే ఆరోగ్యం : మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



గెలుపొందిన జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న రాజమౌళి, వీరప్రసాద్

**గజ్వేల్, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త):** ఆటల వల్ల ఆరోగ్యంగా ఉంటామని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ క్రికెట్ అసోసియేషన్ మెంబర్స్ భరత్, చారి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి సౌజన్యంతో నియోజకవర్గ టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ 20 జట్లతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేసి క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్నారన్నారు. అనంతరం ఆయన విన్నర్స్, రన్నర్స్‌కు ట్రోఫీలతో పాటు రూ.20వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో సిఐ వీరప్రసాద్, సిద్దిపేట జిల్లా ఐవిఎఫ్ యువజన అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్, ఆరిఫ్, కొమురవెల్లి ప్రవీణ్, గాడిపల్లి బలరాం, తాహెర్, సీనియర్ క్రికెట్ బాకి స్వామి, ఖాజా, కరుణాకర్, హరిప్రసాద్, ఓబేదూర్, కన్నా, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కెఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు, యువకులకు పూర్తిస్థాయిలో కంప్యూటర్‌పై అవగాహన కల్పించలన్న సంకల్పంతో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్ అందించడం జరుగతుదన్నారు. ప్రతి శనివారం సిద్దిపేటలో ఎజాస్ హైమద్ అధ్వర్యంలో చేతిరాత నేర్పించడం జరుగుతుందన్నారు. అసక్తిగల విద్యార్థులు టెన్త్‌క్లాస్ మెమో, అధార్ కార్డు, ఫోటో తీసుకవచ్చి హైదారాబాద్ రోడ్డులోని మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో గల వేదా సొల్యూషన్స్ శిక్షణ కేంద్రంలో అప్పగించాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కెఆర్అర్ ఫౌండేషన్ ప్రతినిధులు రాజ్‌కుమార్, ఎజాజ్‌పటేల్, సురేందర్‌గౌడ్,మహమ్మద్ యూసుఫ్, హాస్‌పాషా, రమేష్, కిరణ్, జగదీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

**బెజ్జంకి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవితలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వీరాపూర్, పోతారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు శిబిరాలను సర్పంచ్‌లు గన్నమనేని అనితరావు, జేరుపోతుల రజితలతో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యలతో బాధపడే వారు కంటి వెలుగు శిబిరంలో చికిత్సలు చేయించుకోవాలన్నారు. గ్రామాల్లో 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరంలో కంటి అద్దాలు అవసరం ఉన్న వారికి వెంటనే ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, ఎంపిటిసి ముక్కిస పద్మ, కో-అప్షన్ సభ్యులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ రేవోజు భాస్కరచారీ, ఎంపిడిఓ దమ్మని రాము, వైద్య సిబ్బంది, నాయకులు లక్ష్మణ్, సుధీర్‌రావు, రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, చెన్నారెడ్డి, కార్యదర్శులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## జబ్బాపూర్‌లో సామూహిక సీమంతాలు

**వర్గల్, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త):** జబ్బాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత మాట్లాడుతూ శిశువుల ఆరోగ్య రక్షణ ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పుట్టిన శిశువుకు వెంటనే ముర్రు పాలు పట్టించాలని తద్వారా శిశువు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని స్పష్టం చేశారు. ముర్రుపాలు పట్టించకుండా తేనె, గ్లూకోజ్ లాంటిని పట్టిస్తున్నారని, దీనివల్ల శిశువు బలంగా ఉండరని అన్నారు. పాలు పట్టించిన అనంతరం శిశువును కదిలిస్తే వాంతులు అయ్యే అవకాశం ఉందని సహజ చర్యగా భావిస్తూ ఆందోళన చెందవద్దని అన్నారు. శిశువు ఆరు సార్లకు మించి మూత్ర విసర్జన చేస్తే సంతృప్తికరమైన పెరుగుదల ఉన్నట్లుగా భావించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నర్సమ్మ, ఉపసర్పంచ్ లింగ కనకరాజు, యాదగిరి, రామచంద్రాగౌడ్, పంచాయతీ కార్యదర్శి కల్పన, అంగన్‌వాడీ కార్యకర్త స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**రాయపోల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన రాయపోల్‌లో మంగళవారం జరిగింది. ఎస్ఐ షేక్ మహబూబ్ కథనం ప్రకారం... రాయపోల్‌కు చెందిన కుమ్మరి ఎలక్షన్(38) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మూడు సంవత్సరాల క్రితం ప్రజ్ఞాపూర్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అప్పటి నుంచి అతనికి చేతకాక ఇంటి వద్దే ఉంటున్నాడు. మంగళవారం ఉదయం ఆగమగం అవుతుందని తెలపడంతో హైదరబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు.



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ గాయత్రి దేవి

## కుంభమేళ వైద్య శిబిరాన్ని పరిశీలించిన డిఎంహెచ్ఓ

**న్యాల్‌కల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** రాఘవాపూర్ శివారులోని మంజీర నది తీరంలో కొనసాగుతున్న మంజీర (గరుడ గంగ) కుంభమేళలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని డిఎంఆమ్‌హెచ్ఓ డాక్టర్ గాయత్రీ దేవి బుధవారం పరిశీలించారు. మే 5వ తేదీ వరకు కొనసాగే కుంభమేళకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానుండటంతో అందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కుంభమేళ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం శిబిరానికి చేరుకున్న డాక్టర్ గాయత్రీ దేవి వైద్యులను, సిబ్బందిని ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. శిబిరం పరిసరాల్లోని ప్రజలతో గాయత్రీదేవి మాట్లాడి శిబిరంలో అందిస్తున్న సేవలను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ పిహెచ్‌సి డాక్టర్ శ్వేతప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

### నేడు మున్సిపాలిటీలో గుర్తింపు శిబిరం

**జహీరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మైనారిటీ రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తు దారులు ఈ నెల 27వ తారీఖున పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి నిర్వహించే ఉమ్మడి గుర్తింపు శిబిరానికి హాజరుకావాలని మున్సిపల్ కమీషనర్ జి మల్లారెడ్డి సూచించారు. ధరఖాస్తు దారులు తమ అన్ని ఒరిజినల్ ధృవపత్రాలతో శిబిరానికి చేరుకోవాలని సూచించారు.

### ఎద్దుమైలారంలో కంటి వెలుగు ప్రారంభం

**కంది, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మండలంలోని ఎద్దుమైలారంలో కంటి వెలుగు రెండవ విడత శిబిరాన్ని బుధవారం ప్రారంబించారు. గ్రామంలోని పాత పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన శిబిరానికి గ్రామస్థులు చేరుకుని కండ్లకు పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఓడిఎఫ్ వర్క్‌కమిటి సభ్యులు, ఎద్దుమైలారం ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు వడ్ల వరకుమార్, ఓడిఎఫ్ ఎంపిటిసి, ఎంపిటిసి మండల ఫోరం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు సరళ, సర్పంచ్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం..అపార నష్టం

**పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి సతీష్, మరియు ఎంపిపి**



వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి సతీష్, ఎమ్మార్వో

**నిజాంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త ః**

నిజాంపేట మండల వ్యాప్తంగా మంగళవారం రోజు రాత్రి కురిసిన అకాల వర్షానికి మండల కేంద్రంలో మరియు నస్కల్, రాంపూర్, నందగోకుల్, నగరం, చల్మెడ, నందిగామ, బచ్చురాజ్‌పల్లి, నార్లాపూర్, చౌకత్‌పల్లి తదితర గ్రామాలలో వరి మరియు మామిడి తోటలు వర్షానికి నేలకొరిగాయి. ఈ మేరకు బుధవారం రోజున మండల వ్యవసాయాధికారి సతీష్ మరియు ఇంచార్జి తహశీల్దార్ గంగాప్రసాద్, ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దాదాపు 450 మంది రైతులకు చెందిన 575 ఎకరాల వరి పంటకు నష్టం వాటిల్లిందన్నారు. అదే విధంగా 11 మంది రైతులకు చెందిన 39 ఎకరాల మామిడి పంట కూడా గాలి దుమారానికి మామిడికాయలు రాలిపడిపోయి నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక నివేదిక రూపొందించి జిల్లా అధికారులకు పంపిచామని ఆయన తెలిపారు.

## సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి

**-పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**

**-బురెడ్డిపల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

**చౌడాపూర్ ఏప్రిల్26,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తెస్తాయని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారాక్ చెక్కులను 15మంది లబ్ధిదారులకు అందించారు. ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ...కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, దళితబంధు, రైతు బీమా లాంటి ఎన్నో పథకాలను నేరుగా అర్హత ఉన్న లబ్ధిదారుల కు ప్రభుత్వం నుంచి అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని మళ్లీ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. జడ్పిటిసి రాందాస్, సర్పంచ్ రంగారెడ్డి, తహసీల్దార్ అశోక్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, నాయకులు వెంకట్, అశోక్, మఠం రాజశేఖర్, కరుణాకర్, శ్రీకాంత్‌రెడ్డి, జుబేర్, అశోక్, శివ కుమార్, పార్టీ శ్రేణులు, బుడగజంగాల సభ్య లు పాల్గొన్నారు.

### వీధి నాటకాలను ప్రోత్సహించాలి : మహిపాల్‌రెడ్డి

**పెద్దేముల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** కనుమరుగవుతున్న నేటి తరుణంలో వీధి నాటకాలను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైన ఉందని బిఆర్ఎస్ యువనాయకుడు రుద్రారం పి.మహి పాల్‌రెడ్డి అన్నారు. ఇటీవల పెద్దేముల్ మండలం జనగాం గ్రామంలో ప్రదర్శించిన నల్లపోచమ్మ ఆట కళాకారులను శాలు వాలతో సన్మానించి కొమురవెల్లి మల్లన్న, శ్రీశైల మల్లన్న స్వామి చిత్రపటాలను వారికి అందజేసారు. ఈ సందర్భంగా పి.మహి పాల్‌రెడ్డి మాట్లాడుతూ వీధి నాటకాల వల్ల గ్రామాలలో స్నేహ సంబంధాలతో పాటు భక్తిభావన పెంపొందేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. వీధి నాటకాలు ప్రదర్శించడం వల్ల గ్రా మాలలో దేవతలు నడయాడి సకల శుభాలు చేకూరుతాయని గ్రామస్థులు విశ్వసిస్తారని అన్నారు. కళాకారులను ప్రోత్సహిస్తు వారిని పి.మహిపాల్‌రెడ్డి సన్మానించడం అభినందనీయమని జనగాం బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు యం.ముకుంద్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంబాపూర్ యంపిటిసి యాలటి శ్రీని వాస్, మాజీ సర్పంచ్‌లు బి.నారాయణ, పి.ప్రకాశం, వార్డు మెంబర్ మోహిద్, యూత్ అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి, యువ నాయకులు నర్సింహ, దత్తు, అశోక్, రాము పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్షం వహిస్తే చర్యలు తప్పవు

**-ఐసిడిఎస్ సిడిపిఓ రేణుక**

**పెద్దేముల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు విధుల్లో నిర్లక్షం వహిస్తే చర్యలు తప్పవని ఐసిడిఎస్ సిడిపిఓ రేణుక హెచ్చరించారు. బుదవారం పెద్దేముల్ మండలం గోపాల్‌పూర్, తింసాన్‌పల్లి, నాగులపల్లి గ్రామాలలోని అంగన్‌వాడి కేంద్రాలను సిడిపిఓ సందర్శించి రికార్డులను పరిశీలించారు. పిల్లలకు అందజేసిన వర్క్‌బుక్‌లను ఉపయోగిస్తున్నారా లేదా అని ఆరాతీశారు. ఈ సందర్బంగా సిడిపిఓ రేణుక మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్లు సమయపాలన పాటించి పిల్లలకు నాణ్యమైన విద్యా భోదనలు అందించాలని అన్నారు. సూపర్‌వైజర్ రాణి, ఆయా అంగన్‌వాడి సెంటర్ల టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్లో డైరీ సమర్పిస్తున్న ముజేమేరేనామ్ సే

సుదీర్ఘనిరీక్షణ తర్వాత ఎల్లోడైరీవారికొత్త సింగిల్‌తో తిరిగివచ్చింది. ముజే మేరే నామ్‌సే 5 మంది సభ్యుల బ్యాండ్‌ది ఎల్లో డైరీలో గీతరచయిత ప్రధాన గాయకుడిగా రాజన్‌బాత్రా, సంగీత నిర్మాత కిటోర్డిస్ట్ నేపథ్య గాయకుడిగా హిమోన్సు పారిఖ్, గిటారిస్ట్‌గా హర్షవర్ధన్ గాధ్వి, డ్రమ్మర్‌గా సాహిల్‌షా, స్టువర్ట్ డికొస్టాబాస్ నటించారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**-సిసి రోడ్లు, ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభం**

**న్యాల్‌కల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బుధవారం శ్రీకారం చుట్టారు. మండలంలోని చీకూర్తి, వడ్డి గ్రామాల్లో 40లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. మండలంలోని వడ్డి గ్రామంలో 22.45లక్షల ఎంఎస్‌డిపి నిధులతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు పనులు పూర్తయితే గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఆరోగ్య తెలంగాణను నిర్మించేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావులు చేస్తున్న కృషితో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. వడ్డిలో ప్రారంభించిన పిహెచ్‌సి ఉప కేంద్రంలో ప్రజలు వైద్య చికిత్సలు అందుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసోద్దిన్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రవికుమార్, సర్పంచ్‌లు అబేద



సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

బేగం, పల్లవి, ఉప సర్పంచ్ నర్సమ్మ, ఎంపిటిసి సభ్యులు సిద్దమ్మ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ సభ్యులు బంటు రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు పాండురంగారావు పాటిల్, సంగమేశ్, కొత్తపల్లి శ్రీకాంత్‌రెడ్డి, రవి, రత్నం, తులసీదాస్ పాటిల్, మిథున్‌రాజ్, బోజప్ప, పెంటప్ప, మహబూబ్ అలీ, గుండయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.



చలో హైద్రాబాద్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

## కరపత్రాన్ని ఆవిష్కరించిన న్యాయవాదులు

**జహీరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** న్యాయవాదుల సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 29వ తారీఖున హైద్రాబాద్‌లో నిర్వహించే కార్యక్రమానికి తరలిరావాలని బుధవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. హైద్రాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో హైద్రాబాద్ కార్యక్రమంలో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంగారెడ్డి న్యాయవాది మహమ్మద్ నిజామోద్దిన్ రషీద్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జహీరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సల్మన్, న్యాయవాదులు టి శ్రీనివాస్, శ్రీనివాస్ ఖన్నా, రుద్రయ్యస్వామి, కార్తిక్ గౌడ్, జనార్దన్, చంద్రశేఖర్‌రెడ్డి, మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు**



విఓఏల సమ్మెలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు

**ఝరాసంగం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ఐకెపి విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ఝరాసంగంలో విఓఏలు కొనసాగిస్తున్న నిరవధిక సమ్మెకు హాజరై తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి ప్రసంగించారు. విఓఏలకు కనీసం 21వేల రూపాయల ను వేతనంగా అందించాలని సూచించారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తిం చాలని, 10 లక్షల రూపాయల ఆరోగ్య, సాధారణ భీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 9 రకాల డిమాండ్లతో చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం స్పందించి న్యాయమైన విఓఏల 9 డిమాండ్‌లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల విఓ ఏలు సిరాజన, రాజుఉ, సూర్‌రెడ్డి మహమ్మద్, సోపియోద్దిన్, నర్సింలు, సిద్దప్ప, సంధ్యారాణి, మాధవి, అనిత, పద్మ, నింగమ్మ, మరి యమ్మ, వసంత, రాములు, చిన్ని, పుష్పలత పాల్గొన్నారు.

## 31వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ రిలే దీక్షలు

**నేడు రామాయంపేట బంద్‌కు పిలుపు**




రిలే దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

**రామాయంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త ః**

రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 31వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్బంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ డివిజన్ ఏర్పాటు చేయాలని గత 31 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, అందుకే నేడు గురువారం నాడు రామాయంపేట పట్టణ బందుకు పిలుపునిస్తు న్నట్లు తెలిపారు. ఒకప్పుడు తాలుకాగా, అసెంబ్లీ నియోజకవర్గంగా ఉన్న రామా యంపేట ఎంతో కళకళలాడుతుండేదని, కానీ నేడు ఒక చిన్న మండలంగా మిగిలిపోవడం జరిగిందన్నారు. కనీసం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయితే పూర్వ వైభవం వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీకి, ఒక వర్గానికి సంబంధించిన దీక్షలు కాదని ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అని ప్రభుత్వం గుర్తించి, వెంటనే రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారన్నారు. అంతే కాకుండా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై చేస్తున్న నిరసనలో బాగంగా ఈనెల 27న గురువారం నాడు రామాయంపేట పట్టణ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ బంద్‌లో పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, కుల సంఘాలు, యువజన సంఘాలు అందరూ పాల్గొని బంద్ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

### పిడుగుపాటుకు ఎద్దు..విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**చౌడాపూర్ ఏప్రిల్26,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మంగళ వారం రాత్రి ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. చౌడాపూర్ గ్రామానికి చెందిన రైతు మందువద కృష్ణయ్య యొ క్క ఎద్దు మంగళవారం పిడుగుపాటుకు గురై మృతి చెందింది. ఎద్దు విలువ 45వేల రూపాయలు ఉంటుందని నష్ట పరిహారం అందించాలని అధికారులను కోరారు. మండల పరిధిలోని వీరాపు రం గ్రామపంచాయతీ పందివరంపల్లికి చెందిన రైతు అనంత ˘య్య తెలిపిన వివరణ ప్రకారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి, తెగిపడిన కరెంట్ వైర్లకు గేదె తగిలి మృతి చెందిందని నష్టపరిహారం అందించాలని కోరారు.

### కంటికి వచ్చు జబ్బులను నిర్లక్ష్యం చేయకూడదు

**షాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిభిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాల ని ముద్దెంగూడ సర్పంచ్ కుర్వ జయమ్మ, ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ముద్దెం గూడ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... సర్వేంద్రీయానాం నయ నం ప్రధానం అని, శరీర అవయవాలల్లో అన్నింటికన్న కీలకమై నవి, ముఖ్యమైనవి కళ్లు అని తెలిపారు. కంటికి వచ్చు జబ్బుల ను ఎప్పుడు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ప్రతి ఒక్కరి జీవితం లో వెలుగులు నింపేది చూపు ఒక్కటేనన్నారు. ఈకార్య క్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



జిల్లా జైలులో ఖైదీలకు సూచనలు చేస్తున్న న్యాయమూర్తి

## జిల్లా జైలును సందర్శించిన న్యాయమూర్తి

**కంది, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు బుధవారం మండలం నందు గల జిల్లా జైలును జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా జైలులోని అధికారులతో కలిసి జైలును పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న సదుపాయాలు, భోజనం తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. ఖైదీలకు అందిస్తున్న భోజనంను న్యాయవాది రుచి చూశారు. వంట శాలను నిశితంగా పరిశీలించి పరిశుభ్రతపై సూచనలు చేశారు. కార్యక్రమంలో జైలు సూపరింటెంట్ భరత్, డిప్యూటీ జైలర్లు, జవాన్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**బిజెపి జిల్లా నాయకుడు పోలీస్ దేవేందర్**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త ః**

రబీ సీజన్‌లో రైతులు వేసిన వరి ధాన్యం రకరకాల రోగాల బారిన పడి, కనీసం పెట్టుబడన్న రాకపోతదా అనే సమయంలో అకాల వర్షాలు రైతులను కంటతడి పెట్టిస్తున్నాయని, వెంటనే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు పోలీస్ దేవేందర్ అన్నారు. బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయంలో గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వడగళ్ళ వానలు రైతులను నట్టేట ముంచేసాయన్నారు. అటు ధాన్య కోసిన రైతులు కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి ఆరపెడితే, అకాల వర్షాలకు తడిసి ముద్దయినాయన్నారు. రైతు ప్రభుత్వం అని ప్రగల్బాలు పలకడం కాదని, పంజాబ్ రైతులకు నష్టపరిహారం కాదు తెలంగాణ రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అంతే కాకుండా రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం పసల్ భీమా యోజన పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పంట నష్టం నివేదికను ఉన్నతాధికారులకు అందించండి

**వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించిన...**

**మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**



వర్షానికి నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త ః**

గత రాత్రి రామాయంపేట మండల వ్యాప్తంగా భారీ వర్షం కురియడంతో నష్టపోయిన పంటల వివరాలను వెంటనే ఉన్నతాధికారులకు అందించాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి స్థానిక వ్యవసాయాధికారులను ఆదేశించారు. బుధవారం నాడు ఆమె మండల పరిధిలోని తొనిగండ్ల గ్రామానికి చెందిన రైతు క్షేత్రాన్ని సందర్శించారు. కాగా మండల వ్యాప్తంగా 42 మిల్లీలీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని, ఈదురు గాలితో కూడిన వర్షం పంట కోతకు సిద్ధంగా ఉన్నటువంటి వరి పంట కొన్ని ప్రాంతాల్లో నేలకొరిందని మండల వ్యవసాయ శాఖ అధికారి రాజ్‌నారాయణ తెలిపారు. పంట నేలకొరగడంతో గింజ రాలిపోవడం జరిగిందన్నారు. ఈ క్షేత్రాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. మొత్తం 1339 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందన్నారు.



కాలనీల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

## డివిజన్‌లో పర్యటించిన కార్పోరేటర్

**-ప్రజలతో సమస్యలపై ఆరా**

**రామచంద్రాపురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీ, ఓల్డ్ ఎంఐజి కాలనీల్లో బుధవారం కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు. మంగళవారం రాత్రికి కురిసిన భారీ వర్షంతో కాలనీలోని మ్యాన్ హోల్స్‌లో నీరు నిండి ఇంటిలోపలికి నీరు చేరడంతో ఐఆర్‌టి టీమ్ మురికిని శుభ్రపర్చి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆదేశించారు. సమస్యకు శాశ్వత పరిష్కారానికి పెన్సింగ్ ఏరియాలో వాటర్ డ్రైన్ మంజూరులో ఉన్నందున త్వరగా పనులు ప్రారంబించాలని సూచించారు. ప్రతి కాలనీలో విరిగిపోయిన చెట్లను వెంటనే తొలగించి రాకపోకలకు ఇబ్బందులు కల్గకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ చంద్రశేఖర్, యుబిడి సూపర్‌వైజర్ రాజు, శానిటరీ సూపర్‌వైజర్ అనిల్, డివిజన్ ప్రెసిడెంట్ బూన్ ఎల్, ఐజి కాలనీ అధ్యక్షులు యాద గిరిరెడ్డి, సర్కిల్ యూత్ అధ్యక్షులు నర్సింహా, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బీమా చెక్కు పంపిణీ

**జహీరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లి గ్రామానికి చెందిన సంజుకుమార్ కుటుంబానికి బుధవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బిఆర్ఎస్ భీమా చెక్కును అందచేశారు. సంజుకుమార్ బిఆర్ఎస్ పార్టీలో క్రీయాశాల సభ్యత్వం ఉండటంతో ఇటీవల ప్రమాదంలో తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు సంజు కుమార్ కుటుంబానికి పార్టీ నుంచి 2 లక్షల రూపాయల భీమా చెక్కును మృతుడకి నామినిగా ఉన్న స్వాతికి అందచేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపిటిసి సభ్యులు ముహమ్మద్ కుతుబుద్దీన్, సంజుకుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ దరఖాస్తులకు గడువు పొడిగింపు

**కంగ్టి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** శారీరక వైకల్యము మల బదిరులు, అంధులు, మానసిక దివ్యాంగుల సహాయార్థం రెట్రోఫిట్టెడ్ మెటోరైజ్ వెహికల్స్, బాటరీ వీల్ చైర్స్, లాప్-టాప్స్, డైసీ ప్లేయర్స్, 4-జి స్మార్ట్ ఫోన్‌లు, డైసీ ప్టేయర్లు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్స్, చంక కర్రలె, వినికిడి తదితర యంత్రములు కొరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని పొడిగించినట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు జూన్ 5వ తేదీ వరకు పరికరాల కొరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని పద్మావతి సూచించారు.

## 29న వీరశైవ లింగాయత్ భనవ నిర్మాణానికి శ్రీకారం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న లింగాయత్ సమాజ్ బాధ్యులు

**సదాశివపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తారీఖున సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని కాశీపూర్‌లో ప్రభుత్వం మంజూరు చేసిన 1 ఎకరం భూమిలో లింగాయత్ సమాజ్ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు జిల్లా సమాజ్ అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్ పేర్కొన్నారు. పట్టణంలోని బసవ సేవాసంఘం కళ్యాణ మండపంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి విడుదల చేశారు. ఈ సందర్బంగా మధు శేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని వీరశైవులు నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో చేరుకోవాలని సూచించారు. కందిలోని ఎస్‌వి గార్డెన్‌లో నిర్వహించే సమావేశానికి ఉదయం 8 గంటల వరకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బాబుపాటిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పపల్లి నర్సింలు, జిల్లా ఉపాధ్యక్షులు పి చంద్రశేఖర్, చైకిమఠం అధ్యక్ష, కార్యదర్శులు చీలమల్లన్న, పిల్లోడి విశ్వనాథం, ఎడ్లబజార్ అధ్యక్ష, కార్యదర్శులు ముద్ద నాగనాథ్, గందిగరాజు, నవీన్, రాచన్న తదితరులు పాల్గొన్నారు.

### బీఎస్పీ పార్టీ పటిష్టతకు సమిష్టిగా కృషి చేయాలి

**ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గండ రాజేశ్వర్**

**కొడంగల్, ఏప్రిల్ 26ప్రభాతవార్త**

బహుజన సమాజ్‌వాదీ పార్టీని గ్రామస్దాయి నుంచి పటిష్టం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గండ రాజేశ్వర్ అన్నారు. బుధవారం స్దానిక ఐబిలో బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ అంగడిరైచూర్ నర్మదకిష్టప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఏప్రిల్ 7న హైద్రాబాద్‌లో నిర్వహించే సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి కార్యక ర్తలను తరలించేలా ఏర్పాటు చేస్తు సభ విజయవంతానికి సమిష్టిగా కృషి చేయాలని సూ చించారు. సభకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మయావతి హజరుకానున్నారని తెలిపారు. అలాగే కొడంగల్ నియోజకవర్గంలో గ్రామస్దాయి, బూతుస్దాయిలో బీఎస్పీని బలోపే తం చేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఈస్వప్ప, కుర్వ రాములు, పురుషోత్తం, సురేష్, వెంకటేష్, ధశరత్, అంజి, వెంకట్రాములు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయాన్ని నమ్ముకున్న యువరైతు

**తక్కు ఖర్చుతో ఎక్కువ లాభం.. అందరితో శభాష్ అనిపించుకున్న రైతు**

**సిర్గాపూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** సూర్యుడు పొద్దు కురవక ముందే నిద్ర లేచి మూట కట్టుకుని నాగలి చేత పట్టుకుని ఎడ్లబండ్లను బండికి కట్టి సాగే పొలానికి వెళ్లి, మళ్లీ సూర్యుడ్ అస్తమించే వరకు మనకోసం మనలాంటి ఎందరో మనుషుల కోసం జీతం కూడా తీసుకోకుండా వ్యవసాయం చేసి మన ఆకలి తీర్చిడం కోసం తన కడుపుకాల్చుకుని కష్టపడతాడు అన్నదాత. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలానికి చెందిన సంగారెడ్డి అనే యువరైతు ప్రకృతి ఒడిలో పంటలు సాగు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. రసాయన ఎరువుల వినియోగంతో పెట్టుబడులు పెరగడం తప్ప లాభం లేదని భావించిన యువరైతు సంగారెడ్డి ప్రకృతి సిద్ధమైన సాగు చేస్తున్నాడు. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగంచి కొత్త వంగడాలను సాగుచేస్తూ అధిక దిగుబడులను సాధించి అనేకసార్లు అటు వ్యవసాయ అధికారులచే మరో పక్క రాజకీయ నాయకులచే మన్ననలు అందుకుంటున్నారు. బొక్కాస్ గౌవ్ గ్రామానికి చెందిన జార సంగారెడ్డి ఇంటర్ పూర్తి చేసుకుని ఉద్యోగం రాకాపోగా తనకున్న ఐదు ఎకరాల్లో సేద్యం చేయాలని



ఆదర్శరైతును సన్మానిస్తున్న కలెక్టర్ (ఫైల్)

భావించి సాగుకు సిద్ధమయ్యారు. అంతే తనకున్న ఐదు ఎకరాల పొలంలో సేంద్రియ ఎరువులను వినియోగించి వ్యవసాయాన్ని ప్రారంబించారు. దీన్ని గుర్తించిన అధికారులు ఆదర్శరైతుగా ఎంపిక చేశారు. అవకాశాన్ని అందిపుచ్చుకున్న యువరైతు వారిచ్చే సలహాలుసూచనలు పాటించి అధిక దిగుబడిని సాధిస్తూ పలువురి ప్రశంసలు పొందుతున్నారు.

## మహిళలు స్వయం ఉపాధి పథకాల్లో ప్రతిభ కనబర్చాలి : జంపనప్రతాప్



1వ వార్డు పెద్దతోకట్టలో మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: మహిళలు వంటింటికే పరిమితం కాకుండా స్వయం ఉపాధి పథకం కింద కుట్టు శిక్షణలో ప్రతిభకనబర్చి మరికొందరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. బుధవారం కంటోన్మెంట్ 1వ వార్డు పెద్దతోకట్ట ప్రాంతానికి చెందిన మహిళలు కుట్టు శిక్షణ నేర్చుకునేందుకు తన సొంత నిధులతో 4 మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ గత జనవరి 26వ తేదీన బస్తీని సందర్శించినప్పుడు తమకు కుట్టు మిషన్లు అందజేసి కుట్టు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక మహిళలు తన దృష్టికి తెచ్చారన్నారు. తన మనువడు జంపన రుషిత్ జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళలు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో కుట్టు మిషన్లు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు వాసంతి, భాగ్య, స్వరూప, స్పందన, అండాలమ్మ, బస్తీ పెద్దలు బాబురావ్, శ్రీనివాస్, సతీష్, నవీణ్, ముఖేశ్,వర తదితరులు పాల్గొన్నారు.

## యావత్ హిజ్రా, ట్రాన్స్‌జెండర్ల సమాజాన్ని దోషులుగా చూడరాదు

### మీడియా, పౌర సమాజానికి వినతి



సమావేశంలో మాట్లాడుతున్న అవంతిక

సైఫాబాద్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: ఇటీవల సనత్‌నగర్‌లో 8 ఏళ్ళ బాలుడిని హిజ్రాగా చెప్పుకుంటున్న ఒక వ్యక్తి దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పలవురు హిజ్రాలు, ట్రాన్స్ జెండర్‌లు తెలిపారు. దోషులు ఎవరైన శిక్షించాల్సిందేనని, పోలీసుల నిష్పాక్షపాతం విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణమ్మ, అవంతిక, ప్రియామూర్తి, విమల, మెనాలిసా, స్టేలా, శోభ, వైజయంతి, వాణి, జోయ, జాస్మి తదితరులు మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలలో నేరప్రవృత్తి కలిగిన వ్యక్తులు ఉన్నట్లే హిజ్రా, ట్రాన్స్ జెండర్లలో కూడా ఉంటారని చెప్పారు. కాగా ఒక వ్యక్తి చేసిన తప్పుకు యావత్ హిజ్రా, ట్రాన్స్ జెండర్లను దోషులుగా చూడటం సమంజసం కాదన్నారు. కుటుంబాల నుంచి, సమాజం లోని అన్ని వసతుల నుంచి, వ్యవస్థల నుంచి బయటకు నెట్టివేయబడ్డ తాము ఇప్పుడిప్పుడేసమాజంలో ముందకు వస్తున్నామని, హక్కులను పొందుతున్నామని, సమాజానికి తమవంతు తోడ్పాటు అందిస్తూ ఒక్కటయ్యే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఈతరుణంలో కొన్ని దుర్ఘటనలు ఆధారంగా చేసుకుని తమ సమాజాన్ని ఆదే దృక్ఫథంతో చూడటం సమంజసం కాదన్నారు. పై విషయాలను దృష్టిలో పెట్టు కుని మీడియా, పౌర సమాజం హిజ్రా, ట్రాన్స్ జెండర్ సమాజంపై నిందలు వేయరాదని వారు విజ్ఞప్తి చేశారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు



ఎమ్మెల్సీని సన్మానిస్తున్న కార్పొరేటర్లు శేషగిరి, జగన్ తదితరులు

దుండిగల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు బుధవారం ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈసందర్భంగా తమతమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలతో పాటు పలు వురు వివిధ శుభకార్యాలయాలకు హాజరు కావాలంటూ ఆహ్వాన పత్రికలను అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరితంగా పరిష్కరిస్తానని హామినిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, ఆయా కాలనీల సంక్షేమసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వారణాసిలో భక్తులకు దశ ఆశ్వమేధ ఘాట్ వద్ద ఉచితంగా మజ్జిగా, అల్పహారం పంపిణీ ప్రారంభం



ఉస్మాన్‌గంజ్‌లో ఉచిత మజ్జిగ పంపిణీ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ,విజయ్‌బాస్కర్,మెడిశెట్టి రాకేష్

అఫ్జల్‌గంజ్,ఏప్రిల్ 26ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రమైన కాశీ వారణాసిలో 12ఏళ్ల కొకసారి వచ్చే పుష్కరాలు ఈసారి గంగానదికి రావడంతో భాగ్యనగర్ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో దశ ఆశ్వమేథ ఘాట్ వద్ద వచ్చే భక్తులకు ఉచితంగా మజ్జిగా, ఆల్పహారం అందిస్తున్నామని సమితి అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ,ప్రధాన కార్యదర్శి రాకేష్ లు పేర్కొన్నారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవిలో మండుతున్న ఎండల్లో ఘాట్‌కు వచ్చే భక్తులకు కొంత మేరకు దప్పిక తీర్చేందుకు,ఉడతాభక్తిగా ఉచితంగా మజ్జిగా అందచేయనున్నట్లు వారు వివరించారు.తెలంగాణ చాంబర్ ఆఫ్ ట్రేడర్స్ సంయుక్తా ఆద్వర్యంలో 33మంది అనాథ చిన్నారులకు అక్కున చేర్చుకుని వారికి,విద్య,వసతి,భోజనం అందిస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా ఉస్మానియా ఆసుపత్రిలో 365 రోజుల పాటు రోగి సహాయకులకు ఆర్ఓయువీ ప్లాంట్, హెల్ప్‌ఏ వీడి సంస్థ ద్వారా మంచినీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కనిశెట్టి వెంకటేశం,నర్సింగ్,నరేందర్,మధు,నార్ల జగదీష్,శ్రీహరి,భిక్షపతి,అశోక్,అమర్‌నాథ్ పాల్గొన్నారు

## ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలి

### హింద్ మజూర్ సభ డిమాండ్



డిమాండ్లు పరిష్కరించాలని నినదిస్తున్న ప్రొఫెసర్ కోదండరాం హెచ్ఎంఎస్ ప్రతినిధులు

హైదరాబాద్, ఏప్రిల్ 26,ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను నిలబెట్టుకో వాలని హింద్ మజూర్ సభ డిమాండ్ చేంది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో హెచ్‌ఎం ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ అసంఘటిత కార్మికులు (కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్) సమస్యలపై ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, హెచ్ఎంఎస్ అధ్యక్షులు రియాజ్ అహ్మద్, ఐఎఫ్‌టియు అధ్యక్షులు శ్రీనివాస్, ఐఎన్‌టియుసి కార్యదర్శి చంద్రశేఖర్ హెచ్ఎంఎస్ కార్యదర్శి కానిగంటి రాజు, టిఎస్‌యుఎస్ అధ్యక్షులు కామెర గట్టయ్య తదితరులు హాజరై ప్రసంగిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కనీస వేతన జీవోలు ఇచ్చినప్పటికీ గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. అందుకు కారణం పరిశ్రమల నుంచి వస్తున్న వత్తిడే కారణమన్నారు. అలాగే ఆర్టీసి, సింగరేణి కంపెనీలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని ఆర్టీసిలోకూడా 61సంవత్స రాలుకు పెంచి పేరివిజన్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కనీస వేతనాల మండలి ఛైర్మన్, సభ్యులు రాజీనామా చేసి చాలారోజులు అయినప్పటికీ మళ్లీ కొత్తకమిటీని నియమించలేదని అనేకరంగాల్లో కనీస వేతన సవరణ జరగలేదని కావున వెంటనే కొత్తసభ్యులను నియమించాలన్నారు. కార్మికుల వేతనాలతో నడస్తున్న ఈఎస్ఐ ఆసుపత్రిలో కుంభకోణాలు జరిగినప్పటికీ ఇప్పటివరకు అవినీతి వర్గాలపై చర్యలు తీసుకోలేదని వెంటనే వారిపై చర్యలు తీసుకుని ఆస్పత్రిలో అన్నిరకాల మందులు ఏర్పాటు చేసి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

## పేదల ఆరోగ్య సంరక్షణకై సిఎం బస్తీ దవాఖానాల ఏర్పాటు: ఎమ్మెల్యే కాలేరు



తిలక్‌నగర్‌లో బస్తీ దవాఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు, కార్పోరేటర్ అమృత

హైదరాబాద్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం సింఎం కెసిఆర్ ఆనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చెప్పారు. ఇందులో భాగంగానే పేదల ఆరోగ్య సంరక్షణ కోసం బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. బుధవారం నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను ఎమ్మెల్యే, కార్పోరేటర్ అమృత కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కాలేరు మాట్లాడుతూ బస్తీ ప్రజల ఇంటికి సమీపంలోనే బస్తీ దవాఖానాలను సిఎం ఏర్పాటు చేసి వైద్య సేవలు లభించేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రతి బస్తీ దవాఖానాలో ఒక డాక్టర్, స్టాఫ్ నర్సు అందుబాటులో ఉంటారని, ఓపితోపాటు ప్రాథమిక రోగ నిర్ధారణ పరీక్షలు, గర్భిణిస్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు టీకాలు వేయడం, కుటుంబ నియంత్రణపై కౌన్సిలింగ్, రక్తహినత, బిపి, షుగర్, క్యాన్సర్ పరీక్షలు మొత్తం 57 రకాల పరీక్షలతోపాటు ప్రాథమిక చికిత్సలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తిపటేల్, బిఆర్ఎస్ పార్టీ నలకుంట డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, న్యాయవాది సత్యనారాయణ, అధికారులు, వైద్యసిబ్బంది, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

## యువత క్రీడల్లో రాణించాలి

### కార్పొరేటర్ పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ బుధవారం డివిజన్‌లోని చంద్రనగర్‌లో పిల్లలకు, యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలు యువత శరీరదారుఢ్యానికి, ఉత్సాహానికి, ఉల్లాసానికి ఎంతోగానో దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు పవన్‌కుమార్, నాయకులు జే నవీన్, నర్సింగ్‌రావ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షాలకు అరుంధతినగర్‌లో మోకాలిలోతు నీళ్లు, అధికారులు, నేతల సందర్శన

చిక్కడపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ అరుంధతినగర్‌లో గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు మోకాలిలోతు నీటిలో బస్తీ వాసులు పడ్డ ఇబ్బందులను స్వయంగా తెలుసుకునేందుకు బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠాజైసింహా బుధవారం పర్యటించారు. వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారి ప్రవీణ్‌కు సమాచారం అందించడంతో ఆయనకు బస్తీకి చేరుకుని సమస్యను వెంటనే పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత ముఠానరేశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, రాజ్‌కుమార్, నాగుల ప్రకాశ్, సరస్వతి, సుధా, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శతాబ్ది పైనాల్ పనులకు శంకుస్థాపన



ఒయు శతాబ్ది పైలాన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్, రిజిస్టార్ లక్ష్మినారాయణ

తార్నాక, మార్చి 26 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కళాశాల ఆవరణలో రూ.70లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఒ.యూ శతాబ్ది పైలాన్ పనులకు వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారయణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఎకరం స్థలం ఏర్పాటు చేయనున్న పైలాన్ పనులను మూడు నెలల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఒ.యూను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేదిశగా ప్రణాళికలతో ముందుకెళ్లుతున్నామిని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఇ.సంజీవ, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ షఫితో పాటు డైరక్టర్లు, ప్రిన్సిపాల్స్, హెడ్, వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పెద్దలు ధరణి పేరుతో భూదోపిడీకి పాల్పడ్డారు

### కాంగ్రెస్ నేత బక్క జడ్సన్ ఆరోపణ

హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వ పెద్దలు ధరణి పేరుతో భూదోపిడీకి పాల్పడ్డారని కాంగ్రెస్ నేత బక్కజడ్సన్ అన్నారు. ధరణి పోర్టల్ రైతుల పాలిట భూతంగా తయారైందని విమర్శించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ దోచుకున్న సొమ్మును దుబాయి మీదుగా అమెరికాకు తరలించి టెక్సాస్‌లో బినామా పేర్లతో భూములకు కొంటున్నారని ఆరోపించారు. ధరణి పోర్టల్ ఉపయోగించుకుని చాలా భూముల కొల్లగొట్టారని అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. ఇలా రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లి రెవెన్యూ గ్రామం లోని పలుసర్వే నెంబర్లలో జరిగిన లావాదేవీలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఆయా సర్వే నెంబర్లలో జరిగిన లావాదేవీల్లో డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి. ఆ డబ్బులు ఎవరెవరికి వెళ్ళాయి అన్నదానిపై సమగ్ర విచారణ చేయాలని జడ్సన్ డిమాండ్ చేశారు.

## నాదోపాసనతో భగవంతుని చేరుకోవచ్చని నిరూపించిన వాగ్గేయకారుడు త్యాగరాజు

### తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీ శంకర్



త్యాగరాజ జయంతి ఉత్సవాలలో మాట్లాడుతున్న జూలూరి గౌరీ శంకర్

ధర్నాచౌక్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: నాదోపాసనతో భగవంతుని చేరుకోవచ్చని నిరూపించిన గొప్ప వాగ్గేయకారుడు త్యాగరాజని తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. బుధవారం త్యాగరాజస్వామి 256వ జయంతి ఉత్సవాలు ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, హరిహర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలకు గౌరీశంకర్ ముఖ్య అతిథిగా హాజరై త్యాగరాజ స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గౌరీశంకర్ మాట్లాడుతూ తెలుగునేలపై పుట్టిన త్యాగరాజు కర్నాటక శాస్త్రీయ సంగీత సామ్రాజ్యాన్ని అధిరోహించటం తెలుగువారిగా మనకెంతో గర్వకారణమని అన్నారు. త్యాగరాజకీర్తనలకు బహుళ ప్రచారం కల్పించటానికి తెలంగాణ సాహిత్య అకాడమీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, హరిహర ఫౌండేషనన వ్యవస్థాపక అధ్యక్షులు మారడాని శ్రీనివాసరావు, అశ్విన్, నరసింహా, రాంబాబు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఒక్కటేనని చాటుతున్న తెలుగు సంస్కృతి సంప్రదాయకళలు



సాయికుమార్ దంపతులను సత్కరిస్తున్న దీపక్, భారతి, వర్మ, రాజేష్

రవీంద్రభారతి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : విశ్వవ్యాప్తంగా ఎవరు ఏ హోదాలోవున్నా మూలాలు మరచిపోకుండా తెలుగు వారంతా ఒక్కటేనని చాటిచెప్పడానికి మూలకారణం తెలుగుజాతి సంస్కృతి, సంప్రదాయాలు, కళలేనని తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన ఉగాది వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ నటుడు సాయికుమార్ అన్నారు. లండన్ తదితర విదేశాలలో తెలుగుభాష, సంస్కృతి పరిరక్షణకు తాల్‌చేస్తున్న సేవలు అమోఘం, అనితరసాధ్యమని కొనియాడారు. ఈ సందర్భంగా సాయికుమార్ తన 5దశాబ్దాల సినీప్రస్థానాన్ని వివరిస్తూ అద్భుతమైన డైలాగ్‌లు చెప్పి సభికులను కేరింతలు కొట్టించి ఆనందడోలికల్లో ముంచెత్తారు. ఈ వేడుకల్లో లండన్ హైకమిషన్ ఆఫ్ ఇండియా దీపక్‌చౌదరి, పర్వతారోహకుడు అన్మిష్‌వర్మ, తాల్ అధ్యక్షురాలు కందుకూరి భారతి, ఉపాధ్యక్షుడు తేలేటి రాజేష్, ట్రస్టీలు గిరిధర్, అనిత తదితరులు పాల్గొని సాయికుమార్ దంపతులను ఘనంగా సత్కరించడంతోపాటు ప్రముఖ వైద్యనిపుణుడు డా. రఘురామ్ పిల్లారిశెట్టిని తాల్ జీవనసాఫల్య పురస్కారంతో సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారులు, వారి తల్లిదండ్రులు వివిధ నృత్యాలతో అలరించగా, ప్రముఖ సినీనేపధ్య గాయకులు హారికా నారాయణ్, అరుణ్ కౌండిన్యలు ఆణిముత్యాల్లాంటి పాటలను సినీసంగీత విభావరిలో వీనులవిందుగా ఆలపించి ప్రేక్షకులను ఉర్రూతలూగించి సంగీతలోకంలో విహరింపజేశారు. యాంకర్ శ్యామల, కెవ్వు కార్తీక్, ఆర్‌జె శ్రీవల్లిలు వ్యాఖ్యాతలుగా వ్యవహరించి కార్యక్రమాన్ని మరింత రక్తికట్టించారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ప్రారంభిస్తున్న పర్వతాల రాజేందర్

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి పర్వాతాల రాజేందర్ అన్నారు. బుధవారం జంగమ్మెట్ బంగారు మైసమ్మ దేవాలయం వద్ద ఆయన చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉదయ్, మణిశంకర్, సంతోష్, కిరణ్ పాల్గొన్నారు.

## ఇళ్లలోకి చేరిన వర్షం నీరు



లోతట్టు ప్రాంతంలో నిలిచిపోయిన వర్షం నీటి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్

అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: జాంబాగ్ డివిజన్ పరిధిలోని యూసుఫ్‌బాబా దర్గా,సుబాన్‌పురా తదితర ప్రాంతాలలో వర్షం నీరు ఇళ్లలోకి చేరడంతో గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆయా ప్రాంతాలల్లో పర్యటించారు. పాత సివరేజ్‌లైన్ పైపులైన్ ఉండటం మూలంగా వర్షం కురిసినప్పుడల్లా పరిస్థితి పునారావృత్తం అవుతుందని స్థానికులు బిఆర్ఎస్ నాయకులకు విన్నవించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల కాలంలో ఈ ప్రాంతంలో కొత్త పైపులైన్ నిర్మాణం పనులు చేపట్టే విధంగా కృషి చేస్తానని స్థానికులకు ఆనంద్‌కుమార్‌గౌడ్ హామీ ఇచ్చారు. చిన్న,చిన్న ఇండ్లలో నివాసం ఉంటున్న వారికి అనేక అవస్థలకు గురవుతున్నట్లు అన్నారు. అధికారులతో మాట్లాడి నిలిచిపోయిన నీటిని తొలగింప చేశారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి.నందుకుమార్, బీర్జు కుమార్ జైస్వాల్, మహ్మద్ అన్వర్, మహమ్మద్ అఫ్జల్ ,మూస అలీ,మహ్మద్‌రఫీక్,సయ్యద్‌అసద్,సయ్యద్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే పిలవడం లేదు అనడం అవాస్తవం

### దుష్ప్రచారంపై వివిధ వివిధ డివిజన్ల అధ్యక్షుల ఖండన



ఆహ్వానపత్రిక అందించిన ఫోటోలను చూపుతున్న బిఆర్ఎస్ నాయకులు

హైదరాబాద్, ఏప్రిల్ 26,ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఆత్మీన వేృ్మళనాలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నుంచి ఆహ్వానం లేదని కొంతమంది పార్టీ నాయకులు ప్రచారం చేయడంలో వాస్తవం లేదని ఆపార్టీ డివిజన్ అధ్యక్షులు తెలిపారు. బుధవారం బాగ్‌అంబర్‌పేట్‌లో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ డివిజన్ అధ్యక్షులు సిద్దార్థ ముదిరాజ్, మేడి ప్రసాద్, భీష్మాలు మాట్లాడుతూ ముందు నుంచి ఆత్మీయ సమ్మేళనాలకు పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లకు ఎప్పటికప్పుడు సమాచారం తాము స్వయంగా అందించామన్నారు. అలాగే మాజీ మంత్రి కృష్ణయాదవ్ గత కొద్దిరోజులుగా రోజుకో బిజెపి నాయకుడిని కలుస్తూ ఫోటోలు దిగుతున్న వ్యక్తిని బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలకు ఎలా ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. కృష్ణయాదవ్ బిఆర్ఎస్ పార్టీకి చేసిందేమీ లేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌పై చవకబారు దుష్ప్రచారం, అవాస్తవాలు మానుకోవాలని లేకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్‌గౌడ్, పులిజాల గెల్వయ్య, సంతోష్, భూపతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ట్రేడర్‌సెల్ అధ్యక్షులుగా బబుత్‌సింగ్ రాజ్‌పురోహిత్



గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ట్రేడర్స్ సెల్ అధ్యక్షులు బబ్బుత్‌సింగ్ రాజ్‌పురోహిత్ నియామకం

బేగంబజార్,ఏప్రిల్ 26ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ట్రేడర్‌సెల్ అధ్యక్షులుగా బబుత్‌సింగ్ రాజ్‌పురోహిత్‌ను నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకి షోర్‌వ్యాస్ బిలాల్ నియమించారు.ఈమేరకు బిఆర్ఎస్ కార్యాలయంలో బబుత్‌సింగ్‌కు నియామకపత్రాన్ని అందచేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో వ్యాపారులకు అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారులకు నమ్మకం పెరిగిందన్నారు. బబుత్‌సింగ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గం బిఆర్ఎస్ ట్రేడర్‌సెల్ అధ్యక్షులుగా నియమించినందుకు నందకిషోర్‌వ్యాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్‌పురోహిత్ సమాజ్ ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు శంకర్ రాజ్‌పురోహిత్ పాల్గొన్నారు.

## ఆలోచింపజేసిన రసరంజని.. మహాభారతంలో మగువలు నాటకం



మహాభారతంలో మగువలు నాటకంలో ఓ దృశ్యం

రవీంద్రభారతి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : ప్రఖ్యాత సాంస్కృతిక, సాహిత్య సేవాసంస్థ రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం రాత్రి నిశుంబిత స్కూల్ ఆఫ్ డ్రామా హైదరాబాద్ వారి సమర్పణలో డా. రామ్మోహన్ హోలగుండి అనుసరణ, అనువాదం, సంగీతం, దర్శకత్వంలో మహాభారతంలో మగువలు నాటకం అద్భుతంగా ప్రదర్శింపబడి ఆహుతులైన అశేష ప్రేక్షకులు, నాటకప్రియులను ఆలోచింపజేసి ఎంతగానో ఆకట్టుకుంది. మహాభారతంలో భీష్ముని అచంచలమైన ప్రతిజ్ఞ, కర్ణుడి విధేయత-శౌర్యం, అర్జునుడి నైపుణ్యాలు, భీముని అసంభవ బలం, యుధిష్ఠిరుని సత్యం, దుర్యోధనుని నీచత్వం.... అయితే మహాభారతంలోని ధైర్యవంతులైన మహిళలందరి సంగతేంటి ? నేటి మన సమాజం నిజంగా మన స్త్రీల దృక్పథాన్ని మార్చేసిందా? ఇప్పటికీ స్త్రీలపట్ల కపటంగా ఉన్నామా? ఈ మహా'భారత్'లో స్త్రీలకు కావాల్సినంత స్వేచ్ఛ ఉందానన్న ప్రశ్నార్థక కథాంశంతో ప్రధాన పాత్రల్లో నిప్పుమీదున్న అమ్మాయిగా అగ్నిక, తల్లి-ఆత్మగా శ్రీలక్ష్మి, కొడుకుగా నాగసాయిఫణీంద్ర, సోదరిగా నిత్యాంగి, సత్యవతి-కుంతిగా తేజశ్రీ, అంబ-ద్రౌపదిగా శుక్లప్రియాంక, భీష్ముడు-యుధిష్టిరుడుగా యశ్వంత్‌శౌర్య, కర్ణుడుగా శ్రీరామ్ బాలాజీ, గాంధారిగా రాధిక దర్శి, కృష్ణుడుగా వీరవెంకటసాయిరామ్ తదితరులు ఆయా ముఖ్యపాత్రలను పోషించగా అద్భుతంగా ప్రతీ సన్నివేశాన్ని కళ్లకుకట్టినట్లు ప్రతీఒక్కరినీ ఎంతగానో ఆకట్టుకొని ఆలోచింపజేసే విధంగా డా. రామ్మోహన్ హోలగుండి అనుసరణ-అనువాదం-డిజైన్-లైటింగ్-సంగీతం-దర్శకత్వంలో మహాభారతంలో మగువలు నాటక ప్రదర్శింపబడి అధికసంఖ్యలో విచ్చేసిన రంగస్థల ప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను మంత్రముగ్ధులనుచేసి వారి హర్షధ్వానాలతో ఆడిటోరియం హోరెత్తి నాటక ప్రదర్శన విజయవంతంగా ముగిసింది.

## ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన మహనీయుడు ఎన్టీఆర్

### టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్‌గౌడ్

### ఈనెల 8న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు



సమావేశంలో ప్రసంగిస్తున్న టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్

ధర్నాచౌక్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు ఎం.అరవింద్‌కుమార్ గౌడ్ కొనియాడారు. త్వరలో జరగబోయే ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను ఉద్దేసించి లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధిస్టానం ఆదేశాలమేరకు ఈనెల 8న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను ఇరు తెలుగు రాష్ట్రాలలో జరపుతున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లోని ఖాజా మాన్షన్ నందు నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు టీడీపీ అభిమానులు, ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. శత జయంతిసభకు (మినీమహానాడుకు) ఎన్టీఆర్ కుమారుడు నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ప్రముఖ సినీ నటుడిగా, ఎన్టీఆర్ వారసునిగా బాలకృష్ణను ప్రత్యేకంగా సత్కరిస్తామని, అదేవిధంగా ఎన్టీఆర్‌తో అనుబంధం ఉన్న ప్రముఖులను, క్రీడీకారులను కూడా సత్కరించి, అవార్డులు అందచేస్తామని వివరించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయి బాబా మాట్లాడుతూ తెలుగుదేశం వ్యవస్థాపకులు, తెలుగు చలన చిత్ర రంగంలో మకుటం లేని మహరాజుగా వెలుగొందిన నందమూరి తారకరామారావు వంద సంవత్సరాల జన్మదిన వేడుకలను టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు, గ్రేటర్ అధ్యక్షులు ఎం.అరవింద్‌కుమార్‌గౌడ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ జయంతి సభ (మినీమహానాడు)కు యువరత్న నందమూరి బాలకృష్ణతో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బక్కల నర్సింహులు హాజరవుతారని తెలిపారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజుగౌడ్, అధికార ప్రతినిధి, ఖైరతాబాద్ ఇన్‌చార్జి శ్రీనివాసనాయుడు, జూబ్లీహిల్స్ ఇన్‌చార్జి జివిజి నాయుడు, రాష్ట్ర నాయకులు ఆరీఫ్, ప్రశాంత్‌యాదవ్, ఎస్.ప్రకాష్, యాదగిరి, సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీపతి సతీష్, తెలుగు మహిళా నాయకులు సి.హెచ్ విజయశ్రీ పాల్గొన్నారు.